1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

సంత, గ్రామపంచాయతీ షాపులు వేలం నిర్వహణ



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి గ్రామపంచాయతీకి ఉన్నటువంటి నాలుగు దుకాణాల సముదాయాన్ని, తైబజార్(సంత) ను బుధవారం దేవరకొండ డీఎల్పీఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. తై బజార్ గ్రామానికి చెందిన గాదెపాక నాగరాజు రూ.1,45, 100 వేలం పాట దక్కించుకున్నారు. నాలుగు దుకాణాలకు వేలంపాట నిర్వహించగా పూల వెంకటయ్య ఒకటి, రెండవ షాపులు 49,600 రూపాయలకు, పోలోజు సుదర్శన చారి రూ.18,100 మూడవ షాపు, కొల్లూరి యాదయ్య నాలుగవ షాపు 20,100 దక్కించుకున్నారు. ఈ వేలం పాట ఏప్రిల్ ఒకటి 2025 నుండి మార్చ్ 31 2026 వరకు సంబంధించినదిగా అధికారులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు : డీఈఓ

మిర్యాలగూడ

పదవ తరగతి పరీక్షల్లో భాగంగా గణిత పరీక్ష 12 కేంద్రాలలో నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలిక ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం కొమ్ము శ్రీను తనిఖీ చేశారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు మండల విద్యాధికారి లావూరి బాలు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**



నవతెలంగాణ-వేములపల్లి

మాడుగుల పల్లి మండల సమస్యలను పరిష్కరించాలని, రైతుల వరి ధాన్యానికి రూ.2800 మద్దతు ధర కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. బుధవారం మాడుగుల పల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుటసమస్యలను పరిష్కరించాలంటూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పోరుబాటలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో సమస్యలపై అధ్యయనం చేశామన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిర ఇండ్లు, పెన్షన్లు అందివ్వాలన్నారు. అంతర్గత రోడ్లు రోడ్లు వేయాలని, అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మండలం ఏర్పడి పది సంవత్సరాలు దాటిన ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవని వెంటనే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వరద కాలువను ఆధునికరించి చివరి భూములకు నీరందేలా చూడాలన్నారు. మండలంలో పారిశుద్ధం అస్తవ్యస్తంగా ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులకు 30 వేల రూపాయలు నష్టపరివారం అందివ్వాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మండలానికి ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ మండలం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. మండలంపై దృష్టి సారించి మండల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్ ,పతాని శ్రీను, అంజయ్య, విష్ణు ,వెంకటయ్య, నాగమణి, లక్ష్మయ్య మల్లారెడ్డి, రవి, రమేష్ ,ఎల్లయ్య, నాగయ్య, భూపతి రెడ్డి, శ్రీను, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పదవ తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న తరగతి గదులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలను కల్పించాలని, పరీక్ష కేంద్రాల్లో పోలీసు భద్రత పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ వంటి గురించి పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అధికారులు ఉపాధ్యాయులు చూడాలన్నారు. కలెక్టర్ వెంట దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, ఆర్డీఓ రమణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి ఆర్. నాగేశ్వరరావు నాయక్, ఎస్సై రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ఐదు సెంటర్లలో బుధవారం నిర్వహించిన గణిత పరీక్షలు ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. జెడ్పీహెచ్ఎస్ నార్కట్ పల్లి లో149 మంది విద్యార్థులకు గాను149 విద్యార్థులు హాజరు కాగా ఎస్వీఆర్ పాఠశాలలో 218 మంది విద్యార్థులకు గాను 218 మంది విద్యార్థులు హాజరయ్యారు శ్రీ చేతన హైస్కూల్లో 105 మంది విద్యార్థులకు గాను 104మంది హాజరు కాగా (1) గైర్హాజరయ్యారు అమ్మనబోలు పాఠశాలలో 63 మంది విద్యార్థులకు గాను 62 మంది హాజరు కాగా (1) గైర్హాజరయ్యారు అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ బి వెల్లంల హైస్కూల్లో 72 మంది విద్యార్థులకు గాను 72 మంది విద్యార్థులు హాజరయ్యారు ఈ విధంగా మొత్తం 607మంది విద్యార్థులకు 65 మంది విద్యార్థులు హాజరుకాగా ఇద్దరు (2) గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి కే .నరసింహ తెలిపారు



ప్రపంచానికి దిక్సూచి అంబేద్కర్

- **మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీ ప్రసన్న రవి**

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రపంచ మానవాళికి దిక్సూచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మేటి చందాపురం తాజా మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీ ప్రసన్న రవి అన్నారు. మండలంలోని ఇందుర్తి గ్రామంలో గత సంవత్సరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. బుధవారం అంబేద్కర్ విగ్రహా ఏర్పాటు పనులను పరిశీలించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి వర్ణించలేనిదన్నారు.యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ సర్పంచ్‌గా గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించనని నేటికీ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు.అదేవిధంగా ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సమీపిస్తున్న సందర్భంగా ఈలోపే అంబేద్కర్ విగ్రహా ఏర్పాటు అయ్యేవిధంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

- **బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్**

నవతెలంగాణ -క్లాక్‌టవర్

నల్గొండ పట్టణంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కట్టా శ్రీనివాస్ మాట్లాడారు 10 తరగతి పెపర్ లీకేజ్ అసలు నిండితులను వదిలి, లీకేజీ బయటపెట్టిన కేటీఆర్ పై కేసు పెట్టడం దుర్మార్గం అని మీ తాటాకు చప్పులకు,ఉడుత ఉపులకు ఎవరు బయపడ రు అని తేలిపారు అదేవిధంగా అధికారపార్టీ కాంగ్రెస్ కార్యకర్తలు లీకేజిలో ఉన్నారని కావాలనే అక్కడి ఎమ్మెల్యే తన అనుచరులను కాపాడుతున్నాడని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఇప్పటికైనా అసలు కారకులని అరెస్ట్ చేసి సూత్రధారులు ఎవరో తెల్చాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలో బీఆర్ఎస్వీ అద్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామాని తేలిపారు.ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ రెడ్డి,మైనం యుగందర్,అంబటి ప్రణీత్, కుంటిగొర్ల లింగయ్య,జాన్‌ప్రేమ్,అనిల్, జానపటి శంకర్, చింటూ,శివ తధీతరులు ఉన్నారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య**



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య విమర్శించారు.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారంపట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని దీంతో గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని కోరారు. ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతు భరోసా 15 వేల రూపాయలను అందజేయాలని ఉపాధి హామీ పథకంలో పని దినాలను పెంచి కార్మికులకు కూలీలకు సంవత్సరానికి 12,500 భరోసా ను అమలు చేయాలని కోరారు. ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనందు, మండల మాజీ కార్యదర్శి రమావత్ లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్, లలో కావలి కృష్ణయ్య, సత్యనారాయణ చారి, యాదగిరి, వెంకటేశం, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పై కేసు నమోదు హాస్యాస్పదం

- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రసన్న రాజ్**



నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 21న నకిరేకల్ పట్టణంలో 10వ తరగతి తెలుగు ప్రశ్న పత్రం లీకేజీ ఘటన విషయమై ట్విట్టర్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చర్యలు తీసుకోవాలని కోరితే ఆయనపై కేసు నమోదు చేయడం హాస్యాస్పదమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కేసులతో కేటీఆర్ గొంతు నొక్కడం ఎవరి తరం కాదన్నారు. గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలో ఝాన్సీ అనే విద్యార్థిని బెదిరించి పరీక్ష పత్రం ఫొటోలు తీసి ప్రయివేటు విద్యాసంస్థ యజమానికి డబ్బులకు అమ్మింది వాస్తవం కాదా.. అని ఆయన ప్రశ్నించారు. పేపర్ లీకేజీ ఎమ్మెల్యే అనుచరులు చేయలేదని చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు చేసిన తప్పును సమర్థించుకునే ప్రయత్నంలో బిఆర్ఎస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై డ్రామాలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ మాజీ ఛైర్మెన్ నూక సైదులు, కట్టంగూర్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ చల్లా కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, నాయకులు చెరుకు వెంకటాద్రి, చెవుగొని శంకర్, గుండాల మల్లేష్, బొడ్డు వెంకన్న, శ్రీకాకుళం మిథున్, చింతమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- **ఎంపీడీవో యాదగిరి**



నవతెలంగాణ- చండూరు

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని చండూరు ఎంపీడీవో యాదగిరి అన్నారు. బుధవారం చండూరు మండలంలోని కస్తాల గ్రామపంచాయతీ అవరణంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీపన్ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలు పనిచేస్తున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పల్లె ప్రకతి వనం, నర్సరీలో పెంచుతున్న చేట్లకు నీరు అందిస్తున్నారా లేద అని పరిశీలించి, ఎన్ని మొక్కలు బ్రతికి ఉన్నాయి. అని వివరాలను సేకరించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది తరదరులు ఉన్నారు.

మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో వేసవి కాల దృష్ట్యా వచ్చిపోయే బాటసారులకు దాహార్తి తీర్చడానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రత్యేక అధికారి బి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి కోటిలు మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రంను ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటాం

- **టీపీసీసీ మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్**



నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 21న నకిరేకల్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి తెలుగు ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు ఉన్నట్లు చేస్తున్న ఆరోపణను నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పకుండా మని టీపీసీసీ మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ ఛైర్మెన్ రజిత శ్రీనివాస్ గౌడ్, నాయకులు గాదగోని కొండయ్య, లింగాల వెంకన్న సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను పక్కనపెట్టి పరిపాలన సాగించిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఏమి చేయాలో అవగాహన లేక మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రశ్నాపత్రం లీకేజీ లో ఎమ్మెల్యే అనుచరుల హస్తము ఉందన్న ఆధారాలు మీ వద్ద ఏమైనా ఉన్నాయా.. ఉంటే ఆ ఆధారాలు పోలీసు అధికారులకు ఇవ్వండి. వారు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. సంఘటన జరిగిన నాలుగు రోజుల్లోనే ఆరుగురుని రిమాండ్ కు పంపించి, మరో ఆరుగురిపై విచారణ జరుగుతున్న విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలుసుకోవాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే ఊరుకోమన్నారు. ఇదే రీతిలో వ్యవహార శైలి ఉంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు డిపాజిట్లు రాకుండా చేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాజుల సుకన్య, కొండ వెంకన్న, నకిరేకంటి నరేందర్, ఉగ్గిడి శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండల కేంద్రములోని ఎస్సీ కాలనీకి చెందిన ఇరిగి శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర్లు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఈ విషయం ఇరిగి శ్రీను ప్రజా సేవకుడు పగడాల సైదులు దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి మృతుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించి మృతుని భార్య ఇరిగి పీరమ్మకు రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట ఇరిగి శ్రీను , ఇరిగి సైదయ్య, ఇరిగి నాగయ్య, అనుముల అంజయ్య, ఇరిగి వెంకటయ్య , దండేం .శ్రీను, వంగూరి పురుషోత్తం, పెదమా అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చండూరు

చండూరు మండలం, మున్సిపల్ పట్టణంలో మంజూరైన కల్యాణ లక్ష్మీ చెక్కులు 52 మంది లబ్దిదారులకు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, మార్కెట్ వైస్ చైర్మెన్ పోలు వెంకట్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి-సుజాత వెంకటేష్ యాదవ్, కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు నల్లగంటి మల్లేశం, అబ్బనబోయిన లింగయ్య, బొమ్మరబోయిన సైదులు, భూతరాజు ఆంజనేయులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్‌రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ జమ్ముల వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచులు మాస నీలిమ చంద్రశేఖర్,పాక నగేష్‌యాదవ్, ఐతపాక జంగయ్య,మాజీ ఎంపీటీసీలు వెంకటంపేట బాలయ్య,ఏర్పుల శ్రీశైలం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పేదలందరికీ ఇండస్థలాలు పంపిణీ చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలంలోని గ్రామాలలో ప్రభుత్వం గతంలో పేదలఇండ్ల స్థలాల కొనుగోలు చేసిన భూమి వెంటనే అర్హులైన వారికి పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్డీవో కార్యాలయంలో డీఏఓ సరోజ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజా పోరు లో భాగంగా మండలం లో అనేక గ్రామాలలో మండల కమిటీ ఆధ్వర్యంలోప్రజా సమస్యల అధ్య యాత్ర లు నిర్వహించినట్లు తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించలని ఎన్నికల ముందు ఆర్భాటంగా పట్టాలు పంపిణీ చేసి తర్వాత పూర్తిగా విస్మరించారని వారన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన లబ్దిదారులు అందరికి ఇల్లు పంపిణీ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు ఓ. యాదగిరి,బిజిలి లింగయ్య, పాతబోయిన జ్యోతి, నల్ల శ్రీను, ఎండి. రహీం,బుడిగ వెంకటేష్, ఎండి షేక్ ఇక్బాల్ వలి, ముగ్గురి నరసింహ, కంబాలపల్లి వెంకటయ్య నాగరాజు,సైదయ్య గీత, మంజుల, వినోదు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందించాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం గట్టుప్పల తహసీల్దార్ రాములుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు, పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, ఇండ్ల స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక లబ్దిదారునికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు చాపల మారయ్య ,మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ ,కర్నాటి వెంకటేశం, రాచమల్ల వెంకట్ రెడ్డి ,అచ్చిన్ శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, పి యాదగిరి, టేకుమట్ల కృష్ణ, రావుల నరసింహ, కక్కునూరి నగేష్, బుచ్చిరెడ్డి సైదులు, శ్రీను నాయక్, ఖమ్మం యాదయ్య, శంకరయ్య, భారతమ్మ, లక్ష్మమ్మ ,రాములమ్మ పాల్గొన్నారు.



ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ బకాయి నిధులు విడుదలచేయాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయ పరిధి లోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ బకాయిల నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యం సంఘం ఆధ్వర్యంలో బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల తరపున ప్రభుత్వం చెల్లించు ఫీజుల ద్వారా మాత్రమే నడుపబడుతున్న డిగ్రీ కళాశాలలకు గత 4 సంవత్సరాల నుండి ఆర్టీఎఫ్ ఎంపీఎఫ్ చెల్లించకపోవడం వల్ల చాలా మంది పేద విద్యార్థులు, యాజమాన్యాలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ఉపాధ్యక్షుడు మెండు వెంకటరెడ్డి ,ఎడ్ల ధనంజయ్య, కోలా శ్రీనివాస్, దామర శ్రీనాథ్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలానికి చెందిన బైరోజు వెంకటేశ్వర్లు మంజూరైన 60 వేల రూపాయల విలువగల సీఎం సహాయ నిధి చెక్కును మాజీ ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారి చలపతిరావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు సీఎం సహాయ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పేలపోలు శ్రీనివాసు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

దాతల దాతృత్వం వెలకట్టలేనిది

సామాజికవేత హన్య నాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

దాతల దాతృత్వం వెలకట్టలేనిదని విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం చైర్మెన్, సామాజిక వేత. పాస్టర్ ధీరావత్ హన్యనాయక్ కొనియాడారు. ఆశ్రమ చిన్నారులచే సేకరించిన 70 బస్తాల బియ్యం వృద్ధులు, యాచకులు, పేదలు, వితంతువులు, వికలాంగులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవ మాధవ సేవ అనే సూక్తిని ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు శ్రీకారం చుట్టానన్నారు. సంఘసంస్కర్తల సేవలను స్ఫూర్తిగా తీసుకొని తన వంతు బాధ్యతగా పేద వర్గాలకు చేయూతనందించడం జరుగుతుందని చెప్పారు. ధనం అందరి వద్ద ఉంటుందని దాన్ని పదిమందికి పంచే గుణం కొందరికే ఉంటుందన్నారు. కార్యక్రమంలో రమాబాయి, డేవిడ్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట

2

గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

క్యాన్సర్ నిర్ధారణ వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

ఈ నెల 28న కోదాడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించు క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ కోరారు. బుధవారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్యాన్సర్ లక్షణాలు శరీరంలో చాలా రకాలుగా వుండవచ్చని కొన్ని సాదారణ లక్షణాలు నిరంతర అలసట, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, జ్వరం, రాత్రివేళ చెమటలు, శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు లేదా వాపు స్త్రీలలో రొమ్ములలో గడ్డలు, రొమ్ములలో నొప్పి, కొన్ని సందర్భాల్లో లైంగిక సంబధం తర్వాత రక్తం రావడం, యోని నుండి దుర్వాసనతో కూడిన పీచు పదార్థం రావడం, నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు గర్భాశయ క్యాన్సర్ లక్షణాలు గాను, నోటిలో గాయాలు, నోటిలో వాపు, మింగడంలో ఇబ్బందులు ఉన్నా క్యాన్సర్ లక్షణాలుగా భావించి మీకు అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తలను సంప్రదించి 28న కోదాడ నిర్వహించే క్యాన్సర్ వైద్య శిభిరానికి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ ప్రియ, సీహెచ్ఓ పద్మ నర్సింగ్ ఆఫీసర్లు, రత్నమేరి, ఎరగాని శివ, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్స్‌ను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మునగాల



మండల కేంద్రంలో సీసీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్స్‌ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్త గంధం సైదులు తెలిపారు. స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ఈ నెల 25న నవతెలంగాణ దిన పత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పదించారు. ఈ మేరకు బుధవారం సీసీ రోడ్డు పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. 25 ఫీట్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయవల్సి వుండగా ఇంటి యజమానులు సహక రించకపోవటంతో 21ఫీట్లకు తగ్గించారని చెప్పారు. దీంతో అధికారులు తమ కెందుకని రోడ్డును ఏడు మీటర్లకు తగ్గించారని తెలిపారు. రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో గ్రామస్తులు వెడల్పు కోసం సహకరించాల్సింది పోయి ఆఫీసర్ల మీద పంచాయతీ పెట్టు కోవడం తగదని ఆయన చెప్పారు. అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పద్మమ్మకు.. మంత్రి పదవి దక్కేనా ?

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ఏకైక మహిళా ఎమ్మెల్యే
- గత అసెంబ్లీ ఎన్నికలలో 50 వేల పైగా భారీ మెజార్టీతో గెలుపు
- కష్టకాలంలో పార్టీకి అండగా పద్మావతి రెడ్డి
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉన్నా రాజకీయాలలో తనదైన మార్క్
- అవినీతి మరక అంటని మహిళా నేత

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రస్తుతం జాతీయ కాంగ్రెస్‌లో వినిపిస్తున్న ఒకే ఒక మాట మంత్రివర్గ విస్తరణ. మిగిలిన ఆరు మంత్రి పదవులు ఎవరిని వర్తిస్తాయి అధిష్టానం ఎవరికీ పెద్దపేట వేస్తుంది అనేది ఒక పెద్ద చర్చగా మారింది. రాష్ట్ర రాజకీయాలు ఒక ఎత్తు అయితే ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒక యుద్ధం ఎత్తు.. రాష్ట్రాన్ని శాసించేస్తాయి. ఈ ఉమ్మడి జిల్లా నేతలకు ఉందనటంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోట. బీఆర్ఎస్ గాలి బలంగా వీచిన సమయంలోనే కాంగ్రెస్ ఇక్కడ తమ సత్తా చాటింది. గత అసెంబ్లీ ఎన్నికలలో కూడా సూర్యాపేట మినహా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. అందుకే రాహుల్ గాంధీకి కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ప్రత్యేకమైన అభిమానం. మంత్రి పదవితో పాటు పార్టీ పదవులలో కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు పెద్దపీట వేస్తారు.



మంత్రి పదవి రేసులో పద్మావతి రెడ్డి..

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి పదవి రేసులో ఉన్నారు. అధిష్టానం ముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం ఈ మాటను చెప్పి ఉంచారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కేవలం ఒకసారి గెలిచిన ఎమ్మెల్యే కాదు. 2014లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్యేగా గెలిచినా పార్టీ అధికారంలో లేకపోవడంతో పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డారు. 2019లో మరల పోటీ చేసిన ప్రత్యర్థి అభ్యర్థి బొల్లమల్లయ్య యాదవ్ పైన స్వల్ప తేడాతో ఓడిపోయారు. తిరిగి మరల 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిలబడి 50 వేలకు పైగా భారీ మెజార్టీతో విజయ ఢంకా మేగించారు. కార్యకర్తలను నాయకులను ఒకే తాటిపై తీసుకువచ్చి కోదాడలో కాంగ్రెస్ను కంచుకోటగా మార్చారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీని మాత్రం వీడలేదు. గత 20 సంవత్సరాలుగా ఎక్కడ కూడా అవినీతి మరక అంటని మహిళా నేత. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సతీమణిగా ఉంటున్నప్పటికీ కోదాడలో తనదైన ముద్రను వేశారు. ఉన్నత చదువులు చదివిన పద్మావతి రెడ్డి ఆర్కిటెక్ విభాగంలో ఉత్తమమైన నైపుణ్యం కనపరచగలరు. ఇంగ్లీష్ మీడియం చదవడంతో ఇంగ్లీషులో ఆమె అనర్గళంగా మాట్లాడగలరు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నేతలందరితోటి ఆమెకు మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

తెలంగాణ ఏర్పాటులో కోదాడ విస్తృత ప్రాముఖ్యత

తెలంగాణ ఉద్యమ సమయంలో కోదాడ ప్రాంతం ఉద్యమానికి బాసటగా నిలబడింది. తెలంగాణ ఏర్పాటులో కోదాడ కీలకపాత్ర పోషించింది. ఇది కేవలం నోటిమాట ద్వారా చెప్పటం కాదు ఇది అక్షర సత్యం. ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కోదాడ కావడం కోదాడ వేదికగా




ఉద్యమం, నాటి పార్టీలు చేపట్టాయి. తెలంగాణ ఉద్యమకారులు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం వద్ద గోడకట్టి నాటి తమ ఉద్యమ భావాలను వెలగక్కారు. ఎక్కడ బెదరని నైజం కోదాడ ప్రాంత వాసులది. విద్యావంతులు కవులు కళాకారులు మేధావులు అందరూ కలిసి కోదాడ ప్రాంతం అడ్డాగా చేసుకుని ఉద్యమాన్ని ఉధృతం చేశారు. అంతటి చరిత్ర కలిగిన కోదాడ కు రాష్ట్రంలో మాత్రం ఉన్నత స్థానం కల్పించలేదు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన నేతలు ఎవరికి కూడా రాష్ట్రంలో మంత్రి పదవి ఇచ్చిన దాఖలాలు లేవు. 1962లో కోదాడ ఎమ్మెల్యేగా గెలుపొందిన అక్కిరాజు వాసుదేవరావు నుండి నేటి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వరకు ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. అందుకే నేడు బలంగా కోదాడ ప్రాంతవాసులు తమ గళాన్ని వినిపిస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి అధిష్టానం ఈ సారి మంత్రి పదవి కచ్చితంగా ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సూర్యాపేట డీఎస్పీ రవిపై వేటు

- శ్రీధర్ రెడ్డికి అదనపు బాధ్యతలు

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో జరిగిన మెంచు చక్రయ్యగౌడ్ హత్య కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా డీఎస్పీ జి.రవిపై వేటు పడింది. పరిపాలనా కారణాలతో ఆయనను హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు డీజీపీ డా.జితేందర్, ఐపీఎస్ సంతకం చేసిన ఉత్తర్వులను పోలీస్ శాఖ బుధవారం విడుదల చేసింది. ఆదేశాల ప్రకారం, సూర్యాపేట ఎస్పీ వెంటనే డీఎస్పీ రవిని తన పదవి నుండి ఉపసంహరించాల్సి ఉంటుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన పోలీస్ ప్రధాన కార్యాలయంలో హాజరుకావాల్సి ఉంటుంది. ఇదే సమయంలో కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన తన నియమిత విధులతో పాటు, సూర్యాపేట డీఎస్పీగా కూడా బాధ్యతలు నిర్వహించనున్నారు. మెంచు చక్రయ్య గౌడ్ హత్య కేసులో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై విచారణ కొనసాగుతుందని ఐజీ సత్యనారాయణ తెలిపారు. లా అండ్ ఆర్డర్ విషయంలో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇటీవల కాలంలో పోలీసుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా హత్యల వంటి సంఘటనల్లో పోలీసులు ముందస్తు సమాచారాన్ని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీస్‌శాఖ నుంచి త్వరితగతిన స్పందన రావడం గమనార్హం. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్‌డీపీవో శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట పరిధిలోని అన్ని కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి సమీపంలో అనుమానాస్పద రీతిలో మరణించిన క్రైస్తవ మత ప్రభోధకులు పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని జిల్లా పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు బాప్టిస్ట్ చర్చిపాస్టర్ రెవరెండ్ ఎం.ప్రభుదాస్, చైర్మన్ రెవరెండ్ మామిడి శాంసన్, జిల్లా అధ్యక్షుడు మీసాల ప్రభుదాస్‌లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హైదరాబాదులో నివాసం వుండె పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి సమీపంలో రోడ్డు ప్రమాదంలో మంగళవారం మరణించిన ఘటనపై అనేక అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. గతంలో పాస్టర్ ప్రవీణ్‌ను చంపుతామని బెదిరింపులు వచ్చాయని, కాబట్టి ఈ సంఘటనపై పోలీసులు సమగ్రంగా న్యాయ విచారణ జరపాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ సలహాదారులు పి, మరియన్న, జవహర్ పాల్, సాయిని జాకబ్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి దానియేల్, పి. వీరేశం, పి. సంజీవ, పి. ప్రసన్న, సత్య ప్రకాష్ పాల్గొన్నారు.

ఎల్ఎంవీ డ్రైవర్లు క్రమశిక్షణతో పనిచేయాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడిపి ప్రయాణీకులను క్షేమంగా గమ్య స్థానానికి చేర్చాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో లైట్ మోటర్ వెహికిల్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు తనకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



నలభై సంవత్సరాల నుండి లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లకు మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎల్లవేళలా అండగా నిలిచిరాని గుర్తు చేశారు. బస్టాండ్ దగ్గర డ్రైవర్లకు అడ్డా ఏర్పాటు చేయడానికి దామోదర్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డిలు సహకారం అందించారని పేర్కొన్నారు. కాబట్టి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా డ్రైవర్లు క్రమశిక్షణ పాటించాలన్నారు. క్యాబ్ డ్రైవర్లు అందరూ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకోవాలని, ఆటో డ్రైవర్లు కూడ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకునే విధంగా పనిచేయాలని అన్నారు. మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త బస్టాండ్ అడ్డకు పునర్జన్మ ఇచ్చింది రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని చెప్పారు. అంతకు. ముందు లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం కొత్తబస్టాండు వరకు ర్యాలీగా తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు జావేద్ బేగ్, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, గుణగంటి వంశి, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్, మాజీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, కోశాధికారి షారుక్, జిల్లా ఐఎన్ టియుసి అధ్యక్షులు కాసాని పాపన్న, కప్పల ఉపేందర్, మొండికత్తి వెంకన్న, ఫణి పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-మద్దిరాల

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎస్సై మల్లయ్య ప్రజలను కోరారు. బుధవారం గోరంట్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్‌తో కలిసి మండల కేంద్రంలో డ్రగ్స్, మద్యం, ధూమపానం లాంటి మత్తు పదార్థాలతో యువత ఏవిధంగా తమ జీవితాన్ని నాశనం చేసుకుంటుందో వివరించి డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా సన్మార్గం లో వెళ్లాలని సూచించారు. ఎవరైనా అపరిచితులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సతీష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గురికి జీవిత ఖైదు

- వివాహేతర సంబంధం పెట్టుకొని భర్తను హత్య చేయించిన భార్య

నవతెలంగాణ-చిలుకూరు

ఓ మహిళ వివాహేతర సంబంధం పెట్టుకొని ప్రియుడు, మరో వ్యక్తి సాయంతో భర్తను హత్య చేయించిన కేసులో కోర్టు ముగ్గురికి జీవిత ఖైదు శిక్ష విధించింది. మండలంలోని కటకమ్మ గూడెం గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన కుక్కల గోపి అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి, కస్తాల వెంకటరత్నం, కుక్కల రేణుక 15 మార్చి 2019న ట్రాక్టర్‌తో గుద్ది హత్య చేశారు. మృతుని తల్లి కుక్కల పుష్పమ్మ ఆనాడు చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు పెట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేస్ చేసి కోర్టుకి తరలించారు. మృతుని భార్య రేణుకతో వివాహేతర సంబంధం కలిగిన దస్తగిరి కావాలనే ఉద్దేశంతో ట్రాక్టర్‌తో తొక్కి చంపించేశారు. ముగ్గురు కావాలనే హత్య చేశారని కోర్టులో రుజువు కావడంతో నల్లగొండ జిల్లా జడ్జి రోజా రమణి నిందితులను దోషులుగా తేల్చి ముగ్గురికి జీవిత ఖైదీ శిక్షను విధించారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-మునగాల



ఏలాంటి వత్తిడిలకు లోనంకాకుండా విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయాలని మునగాల తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రెండు పరిక్షా కేంద్రాలను ఎంపిడిఓ రమేష్ దీన్‌దయాల్‌తో కలిసి పరిశీలించారు. చదువుల్లో రాణించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల సమీపాల్లో ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పరిక్షలు ప్రశాంతం గా జరుగుతున్నట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తహసీల్దారుకు వివరించారు. బందోబస్తు కార్యక్రమంలో ఎఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ధర్నాకు తరలిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-నూతనకల్



జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కై నిర్వహించే ధర్నాకి మండల కేంద్రం నుండి సిపిఐ ఎం నాయకులు భారీ సంఖ్యలో బుధవారం తరలి వెళ్లారు తరలి వెళ్లిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి సిఐటియు మండల కన్వీనర్ బొజ్జ శ్రీను కమిటీ సభ్యులు బత్తుల తిరుమలేష్, నాయకులు దగ్గుల రామచందర్ పోలేపాక శ్రీను బొజ్జ విజయ్ కామిని పరమేష్ తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి బాలుడు మృతి

నవతెలంగాణ-నూతనకల్



ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి బాలుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మీర్యాల గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బొప్పని రిషి(10)ని అతని బావ కల్లపెల్లి పవన్ ద్విచక్ర వాహనంపై బాలుడిని వెనకాల కూర్చోపెట్టుకొని లింగంపల్లి నుండి దిర్శనపెల్లి అడ్డరోడ్డుకు వెళుతున్న క్రమంలో అతివేగంగా వెళ్లడంతో ఒక్కసారి స్కిడ్ అయి బైక్ పడిపోవడంతో బాలుడికి తలకి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి బొబ్బిలి సుజాత ఫిర్యాదు మేరకు అతివేగంగా బైక్‌ను నిర్లక్ష్యంగా నడిపిన పవన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు.

ట్రాక్టర్ ఆటో ఢీకొని.. మహిళకు గాయాలు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని రఘునాథపాలెంలో ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంత ఆటోలో మిర్చి వేరేందుకు వెళ్తున్న మహిళకు తీవ్రగాయాల పాలైన సంఘటన బుధవారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మఠంపల్లికి చెందిన దైద మానస ఆటోలో కొంతమంది కూలీలతో కృష్ణాపురంలో మిరపకాయ కూలీకి వెళుతుండగా రఘునాథపాలెం సెంటర్లో నాయుడు గురవయ్య అనే వ్యక్తి తన ట్రాక్టర్ను అజాగ్రత్తగా నడిపి ఆటోను ఢీకొట్టడంతో మానస కుడికాలుకు బలమైన గాయమైనదని తెలిపారు.దైద రాయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై పి.బాబు తెలిపారు.

పండుగ వాతావరణంలో సన్న బియ్యం పంపిణీ చేయాలి

- ఏప్రియల్ 1 నుండి ప్రతి పేదవారికి పోషకాలతో కూడిన నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రేషన్‌షాప్‌లలో మామిడి తోరణాలు, పూల దండలు కట్టి పండుగ వాతావరణంలో సన్నబియ్యం పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి సన్న బియ్యం పంపిణి గురించి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఏప్రిల్ 1 నుండి ప్రతి రేషన్‌షాప్‌లో సన్నబియ్యం పంపిణీ చేయాలని సూచించారు. సూర్యాపేట రైతులు పండించిన పంట మిల్లులో మర ఆడించి సన్నబియ్యంను సూర్యాపేట పేదలకి పంపిణి చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో తినడానికి ఆహారం లేక ఇతర దేశాల నుండి మనం ధాన్యాలు దిగుమతి చేసుకున్నాం కానీ నేడు మన జిల్లా నుండి 10 నుండి 15 రకాల సన్న దొడ్డు రకం వడ్లను పండించి ఇతర జిల్లాలకి, రాష్ట్రాలకి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. ప్రభుత్వం పేదలందరికీ సన్నబియ్యం ఉచితంగా పంపిణి చేసి ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం ఇస్తుందని ఎట్టి పరిస్థితిల్లో సన్నబియ్యం స్థానంలో దొడ్డుబియ్యం ఇవ్వకూడదని సన్నబియ్యంలో ఎఫ్ఆర్ కె(ఫోర్ట్ ఫైడ్ రైస్ కేర్నల్స్) పోషకాలతో కూడిన గుళికలు ఉంటాయని అవి ప్లాస్టిక్ బియ్యం కావని ప్రజలకి డీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ -పాస్ మిషన్ ద్వారా రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 6 కేజీల చొప్పున ఉచితంగా పంపిణి చేయాలని, తూకంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని అన్నారు. ఏప్రిల్ 1న జిల్లాలోని 610 షాప్‌లు తప్పకుండా ఉదయం 8 గంటల నుండి బియ్యం పంపిణి ప్రారంభించాలన్నారు. తదుపరి అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణి చేస్తుందని, అన్ని దానాలలో అన్నదానం గొప్పది కాబట్టి పేదవాడి ఆకలి తీర్చే సన్నబియ్యం పంపిణి మహోత్మక కార్యక్రమంలో రేషన్ డీలర్లు కీలక పాత్ర పోషించి ఎలాంటి సమస్య లేకుండా పేదలకు బియ్యం పంపిణి చేయాలన్నారు. సన్నబియ్యం లో ఎలాంటి అవకతవకలు జరిగితే డిపార్మెంటల్ చర్యలతో పాటు, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.రేషన్ షాప్ లను తహసీల్దార్ లు, డి టి లు,విజిలెన్స్ అధికారులు, టాస్క్ పోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ లు చేస్తారని తెలిపారు.రేషన్ షాప్ లలో ప్రస్తుతం ఉన్న దొడ్డు బియ్యంను కమిషనర్ గారి తదుపరి సూచనలు వచ్చేంత వరకు భద్రపర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఎస్ ఓ రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ లు, డి టి లు, రేషన్ డీలర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు

- మహిళా, బాలల పట్ల వేధింపులపై ధైర్యంగా పిర్యాదు చేయాలి: ఎస్పీ కె.నరసింహ

నవతెలంగాణ-సూర్యాపేట



మహిళలు, బాలల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని వేధింపులపై ధైర్యంగా పిర్యాదు చేయాలని ఎస్పీ కె.నరసింహ హెచ్చరించారు. బుధవారం స్థానిక మహిళా భరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాలను ఆయన సందర్శించి కార్యలయంలో రికార్డ్స్‌ను పరిశీలించి మాట్లాడారు. వేదింపులకు, దాడులకు గురైన వారికి షీ టీమ్స్, భరోసా సెంటర్స్ వారు బరోసా, ధైర్యం కల్పించాలని అన్నారు. సిబ్బంది నిర్వహిస్తున్న పనులులు, మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదంతో పని చేయాలన్నారు. వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలని ఎస్పీ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక ధైర్యం, అవసరమైన వారికి చదువు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని వివరించారు. బరోసా సెంటర్, షీ టీమ్స్ విధి విధానాలు, లక్ష్యాలు, ఉద్దేశం, లైంగిక దాడులకు గురైన మహిళల, బాలల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంరక్షణ చర్యలు, కల్పించాల్సిన భద్రత మొదలగు అంశాలపై, కళాశాలల్లో విద్యార్థులకు, సమాజంలో మహిళల భద్రత, రక్షణ చట్టలపై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలు గురించి బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందికి ఆయన వివరించారు. వేదింపులపై ధైర్యంగా పిర్యాధు చేయాలని కోరారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, ఎవరైనా వేదింపులు, లైంగిక దాడులకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. పిల్లలపై లైంగిక దాడులు పోక్సో చట్టం కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయని పేర్కొన్నారు. సాంకేతికత ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తును చేస్తున్నామని, ఫాస్ట్ ట్రాక్ లో మాదిరిగా నేరాల్లో త్వరగా శిక్షలు అమలైయ్యేలా పోలీసు శాఖ పని చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బారోసా సెంటర్ యస్సై మౌనిక, షీ టీమ్స్ యస్సై నీలిమ,ఏ యస్సై లు సైదాభి, సాలయ్య, బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగానికి మరో పేరు ధర్మ బిక్షం

- కామ్రేడ్ ధర్మ బిక్షం 14వ వర్ధంతి కార్యక్రమంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, త్యాగానికి మరో పేరు అమరజీవి కామ్రేడ్ ధర్మభిక్షం అని సూర్యాపేట జిల్లాకు ఆయన పేరును ప్రభుత్వం పరిశీలించి నామకరణం చేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. ధర్మభిక్షం వర్ధంతి సందర్బంగా బుధవారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఉన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి ఆదర్శప్రాయంగా నిలిచిన గొప్ప మహనీయుడని కొనియాడారు. గీతా పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల సోదరుల హక్కుల సాధనకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా విరోచితమైన పందాన్ని ఎంచుకొని పోరాటం చేసిన మహనీయుడని వారి పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, బొమ్మగాని నాగభూషణం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దొరెపల్లి శంకర్, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు, ఖమ్మం పాటి అంతయ్య, గుగులోతు రాజారాం, సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి మండారెడ్డి డేవిడ్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, సిపిఎం నాయకులు ఎలుగూరి గోవింద్, ఖమ్మం పాటి రాము, నిమ్మల ప్రభాకర్, దేశ గాని హేమలత, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు ,ప్రజాసంఘాల బాధ్యులు ,అభిమానులు, మేధావులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



చింతలపాలెం: మండలం కేంద్రంలో సీపీఐ కార్యాలయం సోమిరెడ్డి వెంకటరెడ్డి భవనంలో కామ్రేడ్ ధర్మ బిక్షం 14వ వర్ధంతిని నిర్వహించామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మర్చిపోలేనటువంటి చరిత్ర తెలుగు ప్రజలకు విముక్తం కలగాలని తెలంగాణ ప్రాంతాన్ని సాయుధ పోరాటం ద్వారా నైజాం నిరంకుశ నవాబు పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నడిపారన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, మాట్లాడుతూ ధర్మ భిక్షం గారి జీవిత చరిత్ర ప్రజలకు వివరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన ఈ కార్యక్రమంలో పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని, దేశ రాజకీయాలలో ముందడుగులో ఉండాలని, ఆటుపోటులు ఎదుర్కొంటూ పార్టీని ముందుకు తీసుకుపోవాలని, ఆశయ సాధన కోసం మనమందరం పనిచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గుండె వెంకటేశ్వర్లు, శ్రీను, సీపీఐ సీనియర్ నాయకులు గోనె అంకయ్య, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి భూరెడ్డి హైమావతి, సిపిఐ నాయకులు ఉస్తేల మగ్గురెడ్డి, ఊస్తేల చిన్న కొండారెడ్డి, ఉసిరికాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

కంది శశిధర్‌రెడ్డి ఫౌండేషన్ దాతృత్వం

నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నీటి కొరత ఏర్పడకుండా కంది శశిధర్‌రెడ్డి చంద్రకళ ఫౌండేషన్ తరపున వాటర్ ప్యూరిఫైడ్ ఆరోగ్య కేంద్రంలో ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మోజేస్, నరసింహ, అంజూమ్, కవిత, సుభాషిణి, యకయ్య,సురేష్, సందీప్, సురేష్ , జయమ్మ, అయి లమ్మ, మహాలక్ష్మి, మమత,పోలీస్ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



పార్లమెంట్ ముట్టడిలో యువజన నాయకులు బట్టే సంతోష్‌కుమార్

నవతెలంగాణ-రామన్నపేట

యువకుల చేతులకు సంకెళ్లు కాదు ఉద్యోగాలు ఇవ్వండి అంటూ జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌భాను చిబ్ ఇచ్చిన సంసద్ ఘోరావ్ పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ పాల్గొని బిజెపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదించారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అవడంతో పాటు, ఉపాధి అడిగినందుకు యువతకు సంకెళ్ళను విధిస్తున్న ప్రధాని మోడీ అహంకార ధోరణికి నిరసనగా ఢిల్లీలో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యాలయం నుండి జంతర్ మంతర్ వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నట్లు ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ విలేకర్లకు తెలిపారు.



ప్రీమియర్ ఎన్నికలలో అవకాశవాద పొత్తులను తిరస్కరించండి, సీఐటీయూని గెలిపించండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

అవకాశవాద పొత్తులతో కార్మిక వర్గాన్ని మోసం చేయాలని చూస్తున్న బీఆర్ఎస్‌కేవీ,బీఎంఎస్ నాయకుల విధానాలను తిప్పికొట్టి కార్మికులకు మెరుగైన ఒప్పందం కోసం సీఐటీయూ కూటమిని గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం యాదాద్రి భువనగిరిజిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీ, కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల ప్రచార సభ సీఐటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, భూపాల్, హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి శ్రీను, కర్రి సత్యనారాయణ, సంపత్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు బచ్చిరెడ్డి, రాజిరెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు రేగు బాలు నర్సయ్య మాట్లాడుతూ 20 ఏండ్లుగా కంపెనీలో జరిగిన గుర్తింపు ఎన్నికలలో బీఎంఎస్, బీఆర్ఎస్‌కేవీ సంఘాలు గెలుపొంది కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు.కంపెనీలో పని చేస్తూ మరణించిన కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిన బీఎంఎస్ విధానాలను ఎండగడుతూ ఏర్పడిన బీఆర్ఎస్‌కేవీ, బీఎంఎస్‌లతో ముందుకు సాగుతూ కార్మిక వర్గానికి మరింత తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక కంపెనీలలో మెరుగైన వేతన ఒప్పందాలు చేసి కార్మికులకు మెరుగైన భవిష్యత్తును బంధించిన సీఐటీయూ అందించిన ఘనత అని తెలిపారు. కార్మిక చట్టాలపై అవగాహన కలిగి, నిరంతరం కార్మికులకు మెరుగైన ఫలితాలు అందించామని వివరించారు.అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి కార్మికులకు అత్యంత నష్టం చేసే నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక వర్గ ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో భవిష్యత్తులో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు ప్రశ్నార్థకంగా మారి, అన్ని కార్మికవర్గాలకు వేతన ఒప్పందంలో అవకాశం కల్పించి, కార్మికులకు నష్టం చేసే విధానాలను తీసుకువస్తున్నారని విమర్శించారు.తర్వాత కేంద్ర ప్రభుత్వ విధానాలను




బలంగా తిట్టిపడుతూ, నికరమైన పోరాటాలు నిర్వహించే సీఐటీయూ ఉదయించే సూర్యునికి గుర్తుపై ఓటేసి గెలిపించడం ద్వారా కార్మిక వర్గానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాడుతుంటే, కార్మిక సంఘ నాయకులుగా చెప్పుకునే బీఎంఎస్ నాయకులు ఎందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిలదీయడం లేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాడే సీఐటీయూ విజయం ద్వారానే కంపెనీలో సమగ్రమైన వేతన ఒప్పందం చేసి, కార్మికుల జీవితాలలో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బురు సత్యనారాయణ, నాయకులు భీమగాని రాములు, హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ, టీఎన్‌టీయూసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ఆగమాగం



- కొంతమంది నేతలపై వసూళ్లు ,సెటిల్‌మెంట్ల ఆరోపణలు
- మాకేం సంబంధం లేదన్నట్టు గా వ్యవహరిస్తున్న ఇతర నేతలు
- నాయకుల తప్పులకు ఎమ్మెల్యే బద్నాం అవుతున్నారని కార్యకర్తల ఆవేదన



యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారం ఆగమాగంగా కనిపిస్తోంది.అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా స్థిరంగా వ్యవహరించడం లేదనే వాదన ఆ పార్టీ కార్యకర్తల్లోనే కొనసాగుతోంది. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సొంత మండలం కావడంతో ఈ మండలమే నియోజకవర్గంలోని ఇతర మండలాలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారైంది.

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పట్టణ ,మండల, ఎమ్మెల్యే మనుషులు ,పార్టీ మనుషులు ,అని గీతలు గీసుకుని పార్టీ ప్రతిష్ట, ఎమ్మెల్యే ప్రతిష్ట పడిపోయే విధంగా వ్యవహరిస్తున్నారని కిందిస్థాయి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌పై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అవినీతి ఆరోపణలు చేస్తున్నా అధికారంలో ఉండి కూడా గట్టిగా స్పందించకుండా వారి వలలో పడి ఎమ్మెల్యేను బద్నాం చేస్తున్నారనే వాదన కొనసాగుతుంది.

కొంతమంది కాంగ్రెస్ నాయకులపై వసూళ్లు, సెటిల్‌మెంట్ల ఆరోపణలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కొంతమంది గుట్ట కాంగ్రెస్ నాయకులపై వసూళ్ల సెటిల్‌మెంట్ల ఆరోపణలు వస్తున్నాయి. ఏ నిర్మాణం జరుగుతున్నా, ఏ వ్యాపారం మొదలు పెడుతున్నా మా వాటా మాకు కావాల్సిందే అంటూ అక్కడ వాలి పోతారనే పేరు ఉంది. సెటిల్‌మెంట్లో ,భూదందాలు ఉంటే ఆ నాయకులే పోలీసులను అడ్డం పెట్టుకొని వ్యవహారం నడిపిస్తారని చర్చ నడుస్తోంది. ఇవన్నీ స్థానికంగా ఉండే కొంతమంది నాయకులే చేస్తున్న ఎమ్మెల్యే బద్నాం కావడం పరిపాటిగా మారింది.

మాకేం సంబంధం లేదన్నట్టు ఇతర నేతల వ్యవహారం

కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులపై వసూళ్ల ,భూదందాల ఆరోపణలు వస్తున్నా అదే పార్టీలో ఉన్న ఇతర ముఖ్య నేతలు తమకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. పార్టీ బద్నాం అవుతున్నా, ఎమ్మెల్యే బద్నాం అవుతున్నా పట్టించుకోకుండా ఉండడం వల్ల ప్రతిపక్షాలకు మరింత ఊపు వచ్చే అవకాశం ఇచ్చినట్లుగా ఉందన్న చర్చ తోపాటు పార్టీ ప్రతిష్ట మరింత దిగజారుతుందనే వాదన పార్టీ క్యాడర్లో ఉంది.

నాయకుల తప్పులకు ఎమ్మెల్యే బద్నాం

కాంగ్రెస్ పార్టీలో గుంపులుగా ఏర్పడి ఎవరికీ ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహారం చేయడంతో పాటు పట్టణంలో వసూళ్ల పర్వం,ప్రతి చిన్న విషయానికి పోలీస్‌స్టేషన్ సెటిల్‌మెంట్లు అంటూ నాయకులు తిరుగుతుండడంతో వారు చేస్తున్న ప్రతి తప్పుకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యనే బద్నాం అవుతున్నారని పార్టీ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. రూ.30 వేల వసూళ్ల నుండి రూ.5లక్షల వసూళ్ల పంచాయితీ కూడా ప్రతిపక్షాలు ఎమ్మెల్యేకే ముడి పెట్టడం తమ పార్టీ నాయకుల చేతగానితనం వల్లే అని పేరు చెప్పడానికి ఇష్టపడిన ఒక కార్యకర్త 'నవతెలంగాణ'కు చెప్పుకున్నాడు. ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత సొంత డబ్బులు లక్షల్లో ఖర్చుపెట్టి నిత్యం ప్రజల్లో ఉంటున్న నాయకుని పై స్థానిక నాయకుల చర్యలు మచ్చ తెచ్చే విధంగా ఉన్నాయని ఆ కార్యకర్త ఆవేదన చెందారు .ఏదేమైనా కాంగ్రెస్ పార్టీలో సమన్వయ లోపంతో ఏ చిన్న సంఘటన జరిగినా ప్రతిపక్షాల వేలు ఎమ్మెల్యే వైపే చూపిస్తుందనే చర్చ అటు పార్టీ కార్యకర్తల్లో ఇటు ప్రజల్లో కూడా కొనసాగుతుంది.

దుంపలమల్లారెడ్డి స్ఫూర్తితో .. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమరయోధుడు దుంపల మల్లారెడ్డి స్ఫూర్తితో మతోన్మాదానికి, మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం దుంపల మల్లారెడ్డి మెమోరియల్ భవనం, భువనగిరిలో నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీపీఐ(ఎం) ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు దుంపల మల్లారెడ్డి 19వ వర్ధంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ఆనాడు దొరలకు, జాగీర్దారులకు వ్యతిరేకంగా మల్లారెడ్డి అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలియజేశారు. పేదలకు భూములు పంచి, గీసే వారికి చెట్టును సాధించి, అన్ని వర్గాల హక్కుల కోసం తాను అనేక త్యాగాలు చేస్తూ ప్రజల పక్షాన పోరాడిన మహాయోధులన్నారు. వారి పోరాట స్ఫూర్తి నేటితరం యువతరానికి ప్రజలకు ఆదర్శమని, స్ఫూర్తిదాయకమని చెప్పారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కలిసివున్న ప్రజల మధ్య మతోన్మాదం పేరుతో విభజన తీసుకొస్తున్నారని విమర్శించారు. మరోపక్క కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పేదలపై భారాలు మోపుతూ ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రయివేట్‌పరం చేస్తున్నారని విమర్శించారు.కేంద్రంలోని బీజేపీ దేశ ప్రజల బాగు కోసం కాకుండా దేశంలో ఉన్న కొంతమంది పెట్టుబడుదారుల బాగు కోసం పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు వల్దాసు అంజయ్య, జిల్లా కార్యాలయం కార్యదర్శి వి. రాంబాబు పాల్గొన్నారు.



భువనగిరిలో..

దుంపల మల్లారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

యాదగిరిగుట్టరూరల్ : దుంపల మల్లారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారంలో దుంపల మల్లారెడ్డి 19వ వర్ధంతిసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాంచన్ నీ కాల్మొక్త దొర అనే బడుగు జీవులను బంధుకులు పట్టించి నైజాం నవాబు నిరంకుశ విధానాల పైన పోరాటాలు నిర్వహించి ఎన్నో త్యాగాలు చేసిన దుంపల మల్లారెడ్డి ఆదర్శ జీవి అని అన్నారు. సీపీఐ(ఎం) పతాకాన్ని సీనియర్ నాయకులు ఒంటేరు పెంటారెడ్డి ఆవిష్కరించారు.ముందుగా దుంపల మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, ఎస్కే లతీఫ్, నేలపట్ల శంకర్, అశోక్ రెడ్డి, ఎల్ల రామ్ రెడ్డి, బిజాడి కుమార్, ఇప్ప రామకృష్ణ, సుంచు దేవయ్య, దుంపల రాంరెడ్డి, ఒగ్గు మల్లయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో..

ఇంటి జాగా కోసం పోరాడితే లాఠీచార్జి,అరెస్టులా?

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అరెస్టును ఖండిస్తున్నాం
- పేదల భూములు లాక్కున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

ఇబ్రహీంపట్నం నాగన్‌పల్లి గ్రామంలో ఇంటి జాగా కోసం పోరాడితే సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం, లాఠీచార్జి చేయడాన్ని ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి.జహంగీర్ అన్నారు.బుధవారం ఆయన ఆట్లాడుతూ ఇబ్రహీంపట్నం నాగన్‌పల్లి గ్రామంలో స.నెం. 189,203లో 577మందికి 20ఎకరాల భూమి ని 2007సంవత్సరంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వహయాంలో ఇంటి స్థలాలకు ఇచ్చారు. పేదలకు వేరే చోట ఇంటి స్థలాలు కొనిస్తామని నమ్మబలికి రామోజీ ఫిలింసిటీ యాజమాన్యం భూములు లాక్కొన్నారన్నారు. ఇంటి స్థలాలు తిరిగి ఇవ్వాలని కొన్నేండ్లుగా పట్టా సర్టిఫికెట్ ఉన్నా..పేదలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.. పేదల భూములు ఖబ్జా చేసిన రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి ప్రభుత్వం వత్తాసు పలుకుతుంది.. పేదల భూములు పేదలకే చెందాలని సీపీఐ(ఎం) ప్రజాపోరాటం చేస్తుంటే పరిష్కరించాల్సింది తమన నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సన్మానించిన పలు సంఘాల సభ్యులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలోని పలు సమస్యలను శాసనసభలో తనదైన శైలిలో మాట్లాడి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తన వాగ్దాటితో ప్రశంసలందు ాకుంటున్నారు. బుధవారం ఆలేరు నియోజకవర్గం నుండి రేషన్ డీలర్ల సంఘం, గొల్ల కురుమ సంఘం, గోపాలమిత్ర ఇతర సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంతో పాటు ,రాష్ట్రంలో ఉన్నపలు వర్గాల సమస్యలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో పాటు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు తనదైన శైలిలో తిప్పి కొట్టారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తి చూపారు.ఈ నేపథ్యంలోనే గొల్ల కురుమల సమస్యలు, గోపాల మిత్రల సమస్యలు ,రేషన్ డీలర్ల సమస్యలను, ఆలేరు నియో జకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిచారు. ఈనేపథ్యంలో పలువురు నాయకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఘనంగా కొనపురి సాంబశివుని వర్ధంతి వేడుకలు

- హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని మరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ పొలిట్ బ్యూరోసభ్యులు,తెలంగాణ ఉద్యమ నాయకులు కొనపురి సాంబశివుడు 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ,మాజీ కార్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ పూలమాలలేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు, మాజీ గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్,రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ జడ్పిటిసి బీరుమల్లయ్య,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ,పట్టణ,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిరణ్‌కుమార్,జనగాం పాండు,రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,నీల ఓంప్రకాష్‌గౌడ్,పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.



నందనం-సిరివేణికుంట బ్రిడ్జిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నందనం నుండి సిరివేణికుంట వెళ్లే మార్గంలో బ్రిడ్జి నిర్మాణపనులను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆగిపోయిన పనులను స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలు చేయడంతో ఇటీవల మొదలైన పనులను మాజీ ఎమ్మెల్యే పరిశీలించి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మండల, పట్టణ అధ్యక్షులు జనగాం పాండు, ఏవీ.కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ మండల పట్టణ ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పడాల వెంకటేష్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భగత్, సతీష్, నిలకొండ శివ,ధనంజయ, మురళి, అశోక్,కొండల్, భాస్కర్, సంతోష్ పాల్గొన్నారు.



29న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజకీయాలకతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ప్రభుత్వాలు మారినా మండలంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ముక్యర్ల పున్నమ్మ, దేశెట్టి సత్యనారాయణ, లక్ష్మయ్య,రమేష్, నరేష్, లక్ష్మి,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా అందజేత

నవతెలంగాణ-భువనగిరి

నిరూపేద ప్రజలు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని భువనగిరి మున్సిపాలిటీ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ పచ్చల హేమలతజగన్‌మోహన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ముల్తానిషాలు అన్నారు. బుధవారం రంజాన్ పండుగ పురష్కరించుకుని పండుగ సామగ్రి అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి సంవత్సరంలాగా.. ఈ సంవత్సరం కూడా సొంత నిధులతో సయ్యద్ అస్మతుల్లా షా జ్ఞాపకార్థంతో అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నరాల ఎట్టయ్య, వేలిగి సురేందర్, మహమ్మద్ అక్బర్, అరుణ్‌షరీఫ్, చాగంటి సురేష్, పల్లెపాటి రామాంజనేయులు, నాగారం శంకర్, ఉబేద్, కర్తల జగన్, మాధగోని కిషన్‌బాబు, మాటూరు శివ, ఇండ్ల బాలరాజ్, సద్దాం, భీష్మయూత్ సభ్యులు పాల్గొన్నారు.

తైబజార్ కబేళా వేలం

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో తైబజారు, కబేళా 2025-2026 సం.. గాను బహిరంగ వేలం గ్రామ ప్రత్యేక అధికారి సందీప్‌రెడ్డి అధ్యక్షతన,మండల పంచాయతీ అధికారి కేదారేశ్వర్ సమక్షంలో నిర్వహించారు.ఈ బహిరంగ వేలంలో మొదటి పాటదారుడు పల్సం రాజు రూ.278500 దక్కించుకున్నారు. వేలం పాటలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బిల్ కలెక్టర్ బాబు, రెండవ వేలంపాట దారుడు మారగోని శ్రీనివాస్, వేలంపాటదారులు బత్తినిలింగయ్య ఎమ్మె అలివేలు మల్లేశం, పబ్బు మల్లేశం, గ్రామప్రజలు బెలిదే శ్రీను, పబ్బు లక్మయ్య,కూర శ్రీను,బత్తిని సత్యనారాయణ,మైసోళ్ల లక్ష్మీనర్సు, దిలీప్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీ వైస్‌చైర్మెన్ గడ్డమిది పాండరీ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ బుధవారం ఆయన నివాసం వద్ద పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం కోసం మంచి డాక్టర్‌ను సంప్రదించాల, వేణుగోపాలస్వామి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మందడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు గూడ ఐలయ్యగౌడ్,యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ యూత్ నాయకులు గడ్డమీది మహోదోయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించాలి

నవతెలంగాణ-బీబీనగర్

ఎల్‌ఆర్‌ఎస్ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హరికిషన్‌రావుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తాము అధికారంలోకొచ్చాక ఎల్‌ఆర్ ఎస్ ఉచితంగా చేస్తామని చెప్పి అధికారంలోకొచ్చాక మాట మార్చి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చు కోవడానికి ఎల్‌ఆర్‌ఎస్ పేరు మీద 75శాతం సామాన్య ,మధ్య తరగతి ప్రజల నుండి వసూలు చేయడం అన్యాయమని తెలిపారు.ఎన్నికలకు ముందు చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్ దాస్ సతీష్, నాయకులు శ్రావణ్‌కుమార్, ఎర్రోళ్ల కృష్ణ,గంటల అశోక్‌కుమార్, పిట్టల సంతోష్, ఓవల్దాస్ ప్రకాష్, పాశం బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.



పిట్టలగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండలపరిధిలోని పిట్టలగూడెం గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని, ఈనెల 28న తహసీల్దార్ ఆఫీస్ ముందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే మహాధర్నా, ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలకార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు కోరారు.బుధవారం మండలంలోని పిట్టలగూడెంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిట్టలగూడెం గ్రామంలో సుమారు 160 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నాయని, 550 ఓటర్లు ఉన్నారని జనాభా ప్రాతిపదికన దృష్టిలో పెట్టుకొని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి పిట్టలగూడెం గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అది ప్రస్తుతం చాడ గ్రామపంచాయతీ పరిధిలో నివాస గ్రామమని, ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పటివరకు నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్‌బియ్యం పెన్షన్ తీసుకోవాలన్నా, తదితర అవసరాల రీత్యా వెళ్లాలన్నా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఈ మధ్యకాలంలో మండలంలో సాకంపల్లి, హబీద్‌నగర్ గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం చాడ నుండి పిట్టలగూడెం ఊరు చివరివరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారని, 700 మీటర్లు కలుపుకొని ఆ గ్రామం వరకు బీటీ రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డేబోయిన మహేందర్,గ్రామ శాఖ కార్యదర్శి కాలియా,గోపాల్, విజయ్‌కాలియా, యాదయ్య, గణేష్‌నాయక్,యాకయ్య, శంకర్, మల్లేష్,శ్రీను, లక్ష్మి, ధర్మయ్య, అనసూర్య ,అండాలు, కలమ్మ యమున తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు



నవతెలంగాణ-కట్టంగూర్

రాష్ట్రంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాల వల్ల కరువు ఏర్పడిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని మునుకుంట్ల గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పేరుతో చెరువులను పూడిక తీసి కాలువల ద్వారా నీటిని నింపి రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. ఆసిఫ్ నగర్ కాలువ ద్వారా మండలంలోని అన్ని చెరువులను గతంలో నింపారని కానీ ప్రస్తుత పాలకులు చెరువులు నింపకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట పీఏసీఎస్ మాజీ ఛైర్మెన్ నూక సైదులు, నాయకులు ఊట్కూరి ఏడుకొండలు,గుండాల మల్లేష్,చిట్యాల రాజి రెడ్డి, మేకల రమేష్, ముప్పిడి యాదయ్య, బిక్షం,చిట్టీమల్లె నర్సింహా నిమ్మనగోటి శివ, పాదూరి శిసుపాల్‌రెడ్డి, తండు సోమయ్య,లింగయ్య, రైతులు శంకరయ్య, యాదయ్యలు ఉన్నారు.

ఆనాడు ఈనాడు దేశాన్ని కాపాడింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-హుజూర్ నగర్

దేశాన్ని స్వాతంత్ర్యంనకు పూర్వం ఆనాడు స్వాతంత్ర్యం తరువాత ఈనాడు పేద ప్రజలకు రక్షణగా నిలిచి దేశాన్ని కాపాడింది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరంకుశ పాలనపై, పేద ప్రజల సమస్యలపై ధర్మభిక్షం రాజీ పడని పోరాటం చేశారన్నారు. ఆయన నాయకత్వం త్యాగం సమాజసేవ అలుపెరగని పోరాటం నేటి యువతకు ఆదర్శం అన్నారు. రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా, మూడుసార్లు రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా పనిచేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు దొంతగాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, జడ వెంకన్న, మామిడి వెంకయ్య, చక్రాల వెంకన్న, బత్తిని నాగరాజు, కుక్కడపు లింగయ్య, బత్తిని ప్రసాద్,మంగయ్య నలమాద వెంకటేశ్వర్లు జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన ఎప్పుడో ?

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకంను అమలు చేస్తూ మండల పరిధిలోని బక్క హేమల తండా గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ గ్రామంలో ఆరు గ్యారెంటీల పథకాలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వం, ఉన్నత అధికారులు ,మండల స్థాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు పూర్తి సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అందులో భాగంగా గత నెల తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ రైతు భరోసా, రుణమాఫీ, ఆత్మీయ భరోసా, వంటి అనేక పథకాలను లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులను ఆదేశించి లబ్ధిదారులకు స్వయంగా అతను ధ్రువీకరణ పత్రాలను కూడా అందజేశారు. కానీ ఇందిరమ్మ కలలు కన్నా ఇందిరమ్మ రాజ్యం తెస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సీ ఎం రేవంత్ రెడ్డి హామీ అమల్లో భాగంగా ఈ గ్రామ పంచాయితీని పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసి వెంటనే నిర్మించాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రామంలో సుమారు 916 జనాభా ఉండగా దాదాపు 300 మంది ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారుల ఎంపికలో మాత్రం 49 మంది అర్హత గల వారిని



సంబంధిత అధికారులు ఎంపిక చేశారు. వారందరికీ ఇండ్లు ప్రతిపాదించినట్లు పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. కానీ తుంగతుర్తి శాసనసభ్యులు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కోసం, శంకుస్థాపన కోసం అనేకసార్లు ముహూర్తం పెట్టినప్పటికీ అనివార్య కారణాలవల్ల ఇప్పటికి రెండుసార్లు వాయిదా పడింది. గత ఆదివారం శంకుస్థాపనకు సమయం ఇచ్చిన కూడా అసెంబ్లీ సమావేశాలు ఉండడం అత్యవసర సమావేశాలతో సమయం కుదరలేదని అధికార పార్టీ నాయకులు ప్రస్తుతం వేసవికాలం కాబట్టి ఇంటి నిర్మాణానికి కావలసిన ఇసుక, కంకర, సిమెంట్, ఇటిక వంటి వస్తువులు అన్నీ విరివిగా దొరికే సమయం వ్యవసాయ రైతులు విరామంగా ఉండే సమయం ఈ సమయాన్నె భూమి పూజ చేస్తే రైతులు ఇంటి నిర్మాణాన్ని వేగంగా చేసుకోవడానికి అనుకూలమైన సమయం కాబట్టి గుర్తించి వెంటనే శాసనసభ సభ్యులు భూమి పూజ చెయ్యాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

నిర్లక్ష్యం వీడి ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేయాలి
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్



ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసి లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడి వేసవికాలంలో రైతులకు అనుకూల సమయంలోనే పనులు ప్రారంభించాలని కోరారు.

ఆస్తిపన్ను అసలు చెల్లిస్తే ..

90 శాతం వడ్డీ రాయితీ ఓటీఎస్ ప్రకటించిన ప్రభుత్వం

మార్చి31వ తేదీ వరకు గడువు

సద్వినియోగంచేసుకోవాలంటున్న అధికారులు

నవతెలంగాణ-భువనగిరి

మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిదారులకు రాష్ట్ర ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. పెండింగ్‌లో లేకుండా రెగ్యులర్‌గా ఆస్తిపన్ను కట్టే వారికి రాయితీ కల్పిస్తున్నది. ఆస్తి పన్ను వసూలు చేసి పట్టణ అభివృద్ధికి నిధులను వినియోగించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నుతో పాటు గతంలోని బకాయిలను చెల్లిస్తే వన్ టైం సెటిల్ మెంట్ స్కీం (ఓటీఎస్) కింద 90శాతం వడ్డీ రాయితీ పొందవచ్చు. బకాయిలకు సంబంధించి అసలును మార్చి 31వ తేదీలోగా చెల్లిస్తే 90 శాతం వడ్డీని మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా పరిధిలో ఆరు మున్సిపాలిటీలు భువనగిరి, ఆలేరు, మోత్కూర్, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్ ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీల అధికారయంత్రాంగం పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. భువనగిరి మున్సిపాలిటీలో రూ.997.87 లక్షలు గాను ఇప్పటి వరకు రూ.559.21 లక్షలు వసూలైంది. మరో రూ.438.66లక్షలు వసూలు కావాల్సి ఉంది. 13వేలక పైగా అసైసెబ్ ఉండగా 5వెల పైగా పన్ను చెల్లించాల్సి ఉంది 90 శాతం రాయితి ప్రకటించిన నేపథ్యంలో సుమారు. 3వేలకు పైగా అర్హులుగా ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఏండ్లుగా ఆస్తి పన్ను బకాయి ఉన్నవారు వడ్డీ రాయితీ కోసం వన్ టైం సెటిల్‌మెట్ స్కీం(ఓటీఎస్)ను సద్వినియోగం చేసుకుంటే మున్సిపాలిటీలకు భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

పన్ను వసూళ్లపై విసత ప్రచారం

గతంలో 5 శాతం రిబేట్ ఉన్న సమయంలో మున్సిపల్ అధికారులు విస్తతంగా ప్రచారం చేశారు. ఇప్పుడు 90 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మున్సిపల్ అధికారులు విస్తతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బిల్ కలెక్టర్లు పట్టణంలో ఇంటింటికీ తిరుగుతూ పన్ను వసూలు చేస్తున్నారు. ప్రత్యక్షంగా లేదా ఆన్ లైన్ లో పన్ను చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అమలు చేసే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.

వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి.

రామలింగం, మున్సిపల్ కమిషనర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వన్‌టైం స్కీమ్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. 90 శాతం వడ్డీ రాయితీ ఇవ్వనుండడం మంచి అవకాశం. మార్చి 31 వ తేదీలోగా పన్ను బకాయిలు చెల్లించే వారికి వడ్డీ రాయితీ వర్తిస్తుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

భువనగిరి మున్సిపల్ బడ్జెట్ రూ.44.27 కోట్లు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపల్ 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ.44,27,47000గా ప్రతిపాదించారు. ప్రతిపాదిత బడ్జెట్‌కు ప్రత్యేక అధికారి హోదాలో అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి బుధవారం ఆమోదం తెలిపారు.వార్షిక బడ్జెట్‌ను గత బడ్జెట్‌తో పోలిస్తే సుమారు రూ.4 కోట్లు తగ్గిస్తూ రూ.44,27,47000తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ఖరారు చేశారు. అంతే మొత్తంలో ఆదాయం పేర్కొనగా రూ.44.16 కోట్లను వ్యయంగా, రూ.11.47 లక్షలు మిగులుగా ప్రతిపాదించారు.

ఆదాయం: ప్రారంభ నిలువ రూ.4.93 కోట్లు, పన్నులు, బదిలీ ఆదాయం రూ. 15.37 కోట్లు, అద్దెల ద్వారా రూ.1.68కోట్లు, పారిశుధ్య విభాగం ద్వారా రూ.54.6 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ.4.03 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ.1.70 కోట్లు, క్యాపిటల్ ఫండ్ రూ.14.08 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సుల రూపకంలో రూ.1.92 కోట్లు మొత్తంగా రూ.44,27,47000 కోట్ల ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.

వ్యయం ఇలా: వేతనాలు, తప్పనిసరి ఖర్చులు రూ.5.90 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 2.87 కోట్లు, విద్యుత్ బిల్లులు రూ.2.56 కోట్లు, రుణాల చెల్లింపులు రూ.1.50 కోట్లు, హరిత బడ్జెట్ రూ.2.33 కోట్లు, నీటి సరఫరా, ఇంజనీరింగ్ విభాగం రూ.4.85 కోట్లు, పరిపాలన వ్యయం రూ.2.14 కోట్లు, పట్టణ ప్రణాళికా విభాగం రూ.20.05 లక్షలు, అభివద్ధి చెందని, బలహీన వర్గాల ప్రాంతాల ప్రాంతాల అభివద్ధికి రూ.32.37 లక్షలు, ప్రజా సౌకర్యాలకు రూ. కోటి 42 లక్షలు, వార్డుల వారిగా అభివద్ధికి రూ.4.05 కోట్లు, మొత్తం వ్యయంగా రూ.44.16 కోట్లు గా పేర్కొంటూ మిగులుగా రూ.11.47 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.

28న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న నల్గొండ కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్ కోరారు. బుధవారం స్థానిక నర్ర రాఘవ రెడ్డి భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్ మండలంలో ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించినట్లు తెలిపారు. మండలంలోని పాలెం గ్రామపంచాయతీ పరిధిలో అర్ధ వారిగూడెం, గోరింకలపల్లి నుండి మోదిని గూడెం గ్రామానికి వెళ్లే రహదారి, ఒగోడు నుండి కొండారం గ్రామానికి పోయే లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. మండలంలోని మండలాపురం నోముల ఒగోడు నెల్లిబండ గ్రామాలలో ఎండిపోయిన వరి పొలాలకు ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నకిరేకల్ పట్టణంలో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేయాలని, ఇంటి పన్నును వన్ టైం సెటిల్మెంట్ కింద 90శాతం సబ్సిడీ కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని మెయిన్ సెంటర్ లో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, డివైడర్ పై మొక్కలను ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల రాజేశ్వర్, చౌగోని నాగయ్య, ఒంటెపాక జమదగ్ని పాల్గొన్నారు.

సాగర్ సీఐగా శ్రీనునాయక్



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ సీఐగా బి. శీను నాయక్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సాగర్ సర్కిల్ కార్యాలయంలో సీఐగా విధులు నిర్వహించిన బీసన్న బదిలీపై జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న శీను నాయక్ నాగార్జునసాగర్ పోలీస్ సర్కిల్ కార్యాలయానికి బదిలీ అయి వచ్చారు. ఈ సందర్భంగా సాగర్ సర్కిల్ పరిధిలోని విజయపురి, పెద్దవూర, తిరుమలగిరి సాగర్ ఎస్సైలు ఘనంగా స్వాగతం పలికారు.

రాజపేట తహసీల్దార్‌గా అనిత



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల తహసీల్దార్‌గా సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం బాధ్యతల స్వీకరించారు. గత నెల 15వ తేదీన విధులు నిర్వర్తిస్తున్న దామోదర్‌ను సీసీఎల్‌కు బదిలీ అయ్యారు.. దీంతో ఫిబ్రవరి 19వ తేదీ నుండి రాజపేట ఇన్‌చార్జి తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ వెంకట్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.

చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదం

- 13 మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామపరిధిలో విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారిపై బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి.చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ సమీపంలో బుధవారం తెల్లవారుజామున విజయ వాడ నుండి హైదరాబాద్ వైపు 65 వ నెంబర్ జాతీయ రహదారిపై వెళ్తున్న కంటైనర్ లారీని లారీ నడుపుతున్న డ్రైవర్ రహదారిపై వెనక వస్తున్నా వాహనాలకు ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండానే స్లో చేశాడు.ఇదే సమయంలో వెనకనుంచి హైదరాబాద్ వైపు జాతీయ రహదారిపై వెళుతున్న ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు ఉన్న లారీని బలంగా ఢీ కొట్టింది. దాని వెనుకగానే వస్తున్న మరో ట్రావెల్ బస్సు ముందున్న ట్రావెల్ బస్సును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో మొత్తం 13 మందికిగాయాలయ్యాయి.గాయపడిన వారిలో ముప్పరాజు మణికంఠ, సుజిత్ కుమార్,శ్రీపాద విజయ్,పోలుకొండ అనూష, మడి విశ్వనాథ్,బిపిన్‌నాయుడు,బిధాన్ సుతార్, రాయపురెడ్డి వీరవాణి (35),9). ఓలేటి మౌనిక(27),10). సుధా జగన్నాథ్ (31),11). కాట్రగడ్డ సాయి చైతన్య ,గడ్డం కిషోర్, కేత శివనారాయణ ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే చౌటుప్పల్ ఏసీపీ, సీఐ మన్మథకుమార్, ట్రాఫిక్ సీఐ విజయకుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చౌటుప్పల్ ప్రభుత్వఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.ట్రావెల్ బస్సు డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో పోలీసులు శ్రమించి అతన్ని బయటికి తీసి ఆసుపత్రికి తరలించి అతని ప్రాణాలను రక్షించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా

నవతెలంగాణ-చండూరు

జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టియు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ అన్నారు. బుధవారం స్థానిక రాజశ్రీ బ్యాంక్ ట్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడి, సవాళ్లను ఎదర్కోవాల్సి ఉంటుందన్నారు. వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇళ్ల స్థలాల విషయమై నివేదికలు అందించినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం .యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వి చంద్రశేఖర్ రెడ్డి, వి వెంకట్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల వంశీ, రాపోలు ప్రభాకర్, సంగేపు మల్లేష్, సంగేపు మల్లికార్జున్, నల్ల స్వామి, ఆడెపు శంకర్, రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను



నవతెలంగాణ-నిడమనూరు

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, రోడ్లను మరియు 350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం భూ కబ్జా కోరని తక్షణమే రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి పేదల ఇండ్ల స్థలాలకు వారి భూములు వారికి అప్పగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం లోని ఆ పార్టీ కార్యాలయం లో వారు మాట్లాడుతూ భూ కబ్జా ోరును అరెస్టు చేయకుండా ఇళ్ల స్థలాల హక్కుదారులను అరెస్టు చేయడం సిగ్గుచేటని, సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మరికొందరు నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని పార్టీ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రామోజీ ఫిలింసిటీ వద్ద నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించిందన్నారు. సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పిందన్నారు. రంగారెడ్డి జిల్లా అధికార యంత్రాంగం భూ కబ్జాదారుడైన రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి అండగా నిలబడుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో హక్కుదారులైన పేదలు వారికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పోలీసులు నాయకులపై, పేదలపై కర్కశంగా ప్రవర్తించి అరెస్టులు చేసిందన్నారు మహిళలని చూడకుండా పోలీసులు దౌర్జన్యం చేశారని చెప్పారు. ఈ నిర్బంధకాండను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.అరెస్టు చేసిన నాయకులందరిని తక్షణమే భే షరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కోమాండ్ల గుర్వయ్య, మల్లికంటి చంద్రశేఖర్, తోటపల్లి బాలనారాయణ,లాలు పాల్గొన్నారు

గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం నాయబ్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ రైతులకు ఎండిన వరికి ఎకరానికి 30,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, రైతాంగానికి సాగునీరు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చిట్టంపహాడ్ గ్రామంలో ఉన్న తోళ్ళ పరిశ్రమ భవనాన్ని నిర్మించి చర్మకార వృత్తిని నమ్ముకుని ఉన్న కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కేతపల్లి, బండ తిమ్మాపురం, శర్భాపురం, పగిడిపల్లి, తుంగపాటి గౌరారం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి ఆయా గ్రామాల ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. గట్టుమల్లేపల్లి గ్రామంలో ఆరు, ఏడు సర్వేలో ఉన్న నాలుగు ఎకరాల ఇంటి స్థలం భూమిని ప్రభుత్వం లేఔట్ చేసి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలకి కేటాయి ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు.జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి రేషన్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్స్ పెండింగ్లో ఉన్నవి వెంటనే మంజూరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పెరమండ్ల రాజు దామేర రవి, సైదులు, వెంకటయ్య, ఎల్లేష్ పాల్గొన్నారు.

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం 42 వార్డు గొల్లగూడెంలో పట్టణ పేదల జనరల్ బాడీ సమావేశంలి జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రకారం సంవత్సరానికి 12000 ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిందని అన్నారు. అది నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలకు మాత్రమే ఇస్తామనడం సిగ్గుచేటు గ్రామీణ ప్రాంతాల్లో భూములు లేక యాంత్రికరణ పెరిగిన తర్వాత వ్యవసాయ పనులు లేక జీవనోపాధి కోసం పట్టణాలకు వలస వచ్చి అద్దె ఇండ్లలో ఉంటూ అడ్డాల మీద కూలీలుగా జీవిస్తున్న పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్సరానికి రూ.200 రోజులు పని దినాలు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ పేదల కు సంక్షేమ పథకాల అమలు కోసం 28న జరుగు జిల్లా కలెక్టరేట్ మహాధర్నా లో పట్టణ పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యురాలు పేర్ల ఎల్లమ్మ సిఐటియు పట్టణ నాయకులు గద్దల శ్యాం కుమార్ పట్టణ పేదలు సభ్యులు తీగల జయమ్మ, కత్తుల సరోజిని, చింతకోటేశ్వరి, షేక్ సాఫీయా, రూపాని దుర్గమ్మ, పేర్ల లక్ష్మి, మణెమ్మ మహేశ్వరి పాల్గొన్నారు.

చక్రయ్య మృతి పార్టీకి తీరని లోటు

- మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి



నవతెలంగాణ-నూతనకల్

మెంచు చక్రయ్య గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దర్శనపెల్లి అడ్డ రోడ్డు తిరుమల ఫంక్షన్ హాల్‌లో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కృషి చేశాడని గుర్తు చేశారు సర్పంచిగా మిరియాల గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత ఆయనదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు ద రిపెల్లి వీరన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల నాయకులు గునిగంటి వెంకన్న అనంతుల శ్రీను, ఇరుగు కిరణ్, మూడ్ మోహన్ నాయక్ బంటు బద్రి తోణుకునూరు సైదులు గౌడ్ బత్తుల నాగమల్లు పళ్ళ వెంకన్న, కొరివి గంగయ్య, ఉప్పుల పాపయ్య పాల్గొన్నారు.

అతివేగంగా వాహనాలను నడపడంతో ప్రాణాలు కోల్పోతున్నారు

- చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



అజాగ్రత్త, అతి స్పీడుగా వాహనాలను నడపడంతో ప్రాణాలు కోల్పోతున్నారనిచౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శుభ ఫెర్టిలిటీ హాస్పిటల్ ఎండి గోరంటి వినయ్ కుమార్‌రెడ్డి సౌజన్యంతో జలాల్‌పూర్ చెరువు కట్ట వద్ద ప్రమాదస్థలిలో రెండు సోలార్ బ్లింకర్స్ రెండు బారికేడ్లను బుధవారం ఏసీపీ మధుసూదన్‌రెడ్డి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు అతి స్పీడు నడపడం వల్ల ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, వాటిని నివారించే జలాల్‌పూరం గ్రామ శివారులో మూలమలుపుల వద్ద జరుగుతున్న ప్రమాదాలు అరికట్టేందుకు ప్రమాదం హెచ్చరిక బోర్డులు సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు డివైడర్ స్టాపర్స్ ఏర్పాటు చేశామన్నారు. గోరంటి ప్రదీప్‌రెడ్డి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న చూసి తన సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను కొట్టించడంతో. ప్రదీప్‌రెడ్డిని వినయ్‌కుమారెడ్డిని ఏసీపీ అభినందించారు ఈ కార్యక్రమంలో పోచంపల్లి సీఐ రాములు, చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ, విజయమోహన్,ఎస్‌హెచ్‌ఓ విజయ్‌భాస్కర్‌రెడ్డి, పోచంపల్లి ఎస్సై వంశీ, ఏఎస్ఐ సైదిరెడ్డి ,కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ రైతు అవార్డు అందుకున్న కంచి మల్లయ్య



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన రైతు మల్లయ్య రాష్ట్రస్థాయి ఉత్తమ రైతు అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలో అందుకున్నారు. సేంద్రియ వ్యవసాయంలో నూతన ఆలోచనలు, ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తున్న మల్లయ్యను ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు.ఉగాది సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ ఆథారిటీ ఛైర్మెన్ శావల దేవదత్ రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మెన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత వై.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రకృతిరత్న అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల జిల్లాకు సంబంధించిన రైతులు కంచి మల్లయ్యకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుడమిపుత్ర అవార్డు గ్రహీత బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి, చాంద్‌పాషా, శరత్కుమారెడ్డి, రైతు శిక్షకులు బసంపల్లి నాగరాజు, కె వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నూతనకల్



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని లింగంపల్లిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామ విద్యుత్ లైన్‌మెన్ కురువ కింద అదే గ్రామానికి చెందిన కారింగుల లక్ష్మణ్(25)చిన్న చిన్న రిపేరు పనులు చేస్తూ ఉండేవాడు. ఆ గ్రామంలో చెరువు కట్టపై విద్యుత్ వైరు తెగడంతో గ్రామస్తులు లైన్‌మెన్‌కు సమాచారం వచ్చారు. సదర్ లైన్‌మెన్ దాన్ని కలెక్షన్ ఇవ్వమని లక్ష్మణ్‌ను కోరాడు. ఎల్‌సీ ఇవ్వమని కోరగా ఒక్క వైరకు ఎల్‌సీ అవసరం లేదు. డైరెక్ట్ గా కలపమని అనడంతో స్తంభం ఎక్కి విద్యుత్ తీగల కలుపుతుండగా విద్యుద్ఘాతానికి గురై ఇస్తంభం పై నుండి కింద పడి మృతి చెందాడు. ఒక్క గాను ఒక్క కొడుకు మృతి చెందడంతో మృతిని తల్లిదండ్రులు రోదిస్తున్నారు .

ఈ విషయాన్ని ఏఈ ప్రణయ్‌ని వివరణ కోరగా లైన్‌మెన్ కింద పనిచేసే వ్యక్తి విషయం నా దృష్టికి రాలేదు. మృతి చెందడం బాధాకరమని తెలిపారు.

ఎస్సారెస్పీ నీటిని ఏప్రిల్ వరకు విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి అలుగుబెల్లి వెంకన్న మాట్లాడుతూ ఎస్సారెస్పీ నీటిని ఏప్రిల్ వరకు విడుదల చేయాలని, చివరి ఆయకట్టు వరకు నీటిని అందే విధంగా చూడాలన్నారు. కాల్వలపై లస్కర్లను ఏర్పాటు చేయాలని, సిమెంట్ కాంక్రీట్‌తో కాలువను మరమ్మతులు చేయాలనీ పూర్తిస్థాయిలో రుణమాపిని చేయాలనీ అన్నారు. చనిపోయిన రైతులకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ నాయకులు దేగల వెంకటకృష్ణ, కొండేటి సంజీవరెడ్డి, దాసరి శీను, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, సీతారాం రెడ్డి, లాలు, రాములు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ అభ్యర్థుల ఆందోళన



నవతెలంగాణ-కోదాడటౌన్

ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని బీఈడి అభ్యర్థుల నియోజకవర్గ అధ్యక్షుడు శివాజీ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణ పరిధిలోని బాపూజీ శాఖ గ్రంథాలయం ఎదుట బుధవారం పదోన్నతుల ప్రక్రియకు వ్యతిరేకంగా అభ్యర్థులు నిరసనకు దిగారు. సీనియర్ ఎస్జీటీలకు 70శాతం మేరా పదోన్నతులు కల్పించడంతో బీఈడి అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. టీచర్ పోస్టుల ఖాళీలాల్లో 30 శాతం మాత్రమే నేరుగా భర్తీ చేస్తూ, 70 శాతం ఖాళీలు పదోన్నతులు కల్పిస్తుండం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాల మాదిరిగా 70 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే నింపుతున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బీఈడీ అభ్యర్థులు రాంబాబు, శ్రీను, సందీప్, నరేష్, శోభ, సారిక, సుమ, తులసి, రమేష్ శ్రీరాములు, శ్రీకాంత్, రామారావు, ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం







- ప్రజా సమస్యలు మరచిన కేంద్ర ప్రభుత్వం
- కమ్యూనిస్టులు అవసరం ఎక్కువగా ఉంది
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ ప్రజల్లో విభజన తెచ్చి, ప్రజా సమస్యలపై పోరాడకుండా కుట్ర చేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విమర్శించారు. సీపీఐ(ఎం) రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల సమగ్ర అభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజాచైతన్య పాదయాత్రలో భాగంగా మంగళవారం రాత్రి మునిపంపుల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తన వ్యక్తిగత ఎజెండా అయినా మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజాసమస్యల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు.దేశంలో ఇప్పుడు రాక్షసపాలన సాగుతుందని, ప్రజలందర్ని సమానంగా చూడడం లేదని, మతం పేరుతో విభజిస్తున్నారని విమర్శించారు. మతం ఇంటికి పరిమితం కావాలనిసూచించారు.మతం పేరుతో పాలన చేస్తున్నవారి తాత ముత్తాతలు మధ్య ఆసియా నుండి వచ్చిన వచ్చిన వారని, మధ్య ఆసియాలో ఏ మతం ఉందో ఆలోచించాలని సూచించారు. డీలిమిటేషన్‌లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంట్‌లో ప్రాతినిధ్యాన్ని తగ్గించి బీజేపీ ఇతటర రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తుందని చెప్పారు. కేంద్రం ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ప్రజా ఉపయోగ పనులు చేయడం లేదని, గత ప్రభుత్వం మిషన్ భగీరథ పైపులు మంచిగానే ఉన్నా వాటి స్థానంలో తిరిగి కొత్త పైపులు వేశారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో డబ్బుల ఖర్చు సరైన పద్ధతిలో జరగడం లేదని దానిపైన ప్రతి ఒక్కరం నిఘా పెట్టాలన్నారు. ఉపాధి హామీ చట్టం నిధులను పక్కదారి పట్టించి నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్‌శక్తులకు లోపాయికారంగా ఊడిగం చేస్తూ దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల సమస్యల పరిష్కరించడంలో పాలకులు చొరవ చూపడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల్ని అధ్యయనం చేసి ప్రజల బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే అంటే కమ్యూనిస్టులకు రాజ్యాధికారం ఇవ్వాలని కోరారు. కమ్యూనిస్టుల కాలం అయిపోయిందని విమర్శిస్తుంటారు. ఇప్పుడు కమ్యూనిస్టులు అవసరం ఎక్కువగా ఉందని చెప్పారు. సాయుధ పోరాటం సమయంలో కమ్యూనిస్టులు అవసరం ఎంతుందో అంతకంటే ఎక్కువ ఇప్పుడుందని, కమ్యూనిజం అజేయమన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా పోరాటం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చే దాకా సీపీఐ(ఎం) పోరాటం ఆగదని, కొనసాగుతూనే ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కినంక హామీలను మరచి ప్రజలను మోసం చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు.ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, పాదయాత్ర బృందం సారథి జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గొరిగి సోములు, బొడిగె రజిత, వేముల సైదులు, కొమ్ము అంజమ్మ, మేడి గణేష్, శానకొండ రామచంద్రం, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి నోముల రమేష్, తాళ్లపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, గంటెపాక శివకుమార్, జోగుల శ్రీనివాస్, బూడిద భిక్షం, మేడి బాషయ్య, యాదాసు నరసింహ, పులిపలుపుల నాగార్జున, అప్పం సురేందర్, హేమలత, ధనమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న "గొర్రెలు తిరగబడ్డాయి" వీధి నాటకం

పాదయాత్రలో జోరుగా కళాకారుల ఆటపాట

రామన్నపేట మండలం సమగ్ర అభివృద్ధి కోసం రామన్నపేట మండల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో కళాకారుల ఆటపాట గ్రామీణ ప్రాంతంలో ప్రజలను అలరిస్తుండగా 'గొర్రెలు తిరగబడ్డాయి' ప్రజలను చైతన్యపరిచే విమర్శనాత్మకమైన వీధి నాటకం ప్రజలను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపజేస్తున్నాయి.



ప్రజా నాట్యమండలి కళాకారులు పాదయాత్రలో భాగంగా మండలంలోని ఇస్కిల్లా, కక్కిరేణి, మునిపంపుల గ్రామాలలో గొర్రెలు తిరగబడ్డాయి వీధినాటకాన్ని ప్రదర్శించారు. ప్రతి కూడలి ప్రాంతాలలో ప్రజా నాట్యమండలి కళాకారులు పాడిన పాటలు గ్రామీణులను అలరించడమే కాకుండా ఆకట్టుకుంది. పాటలు వినడానికి, వీధి నాటకాన్ని చూడడానికి గ్రామీణ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రద్ధగా చూస్తూ వినడమే కాకుండా అందులోని పాత్రధారులు ప్రదర్శించిన సన్నివేశాలను చర్చించుకోవడం కనిపించింది.

98 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సీపీఐ(ఎం) పాదయాత్ర

ఈనెల 23న రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి సాధన కోసం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ చేత ప్రారంభమైన సీపీఐ(ఎం) ప్రజాచైతన్య పాదయాత్ర బుధవారంతో 98 కిలోమీటర్లకు చేరుకుంది. కొమ్మాయిగూడం, రామన్నపేట, జనంపల్లి, ఉత్తటూరు, ఇస్కిల్లా, కక్కిరేణి, రంగమ్మగూడెం, ఎన్నారం, కుంకుడుపాముల, తుర్కపల్లి, సూరారం, బాచుప్పల, పల్లివాడ, మునిపంపుల, దుబ్బాక, కొత్తగూడెం, లక్ష్మాపురం, శోభనాద్రిపురం, నీర్నెముల గ్రామాలలో పాదయాత్ర కొనసాగింది. పాలకులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించకపోవడం మూలంగా గ్రామాలలో అనేక సమస్యలు అపరిష్కృతంగా పెండింగ్‌లోనే ఉన్నాయని ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సభ్యులు తెలిపారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని విద్యార్థులను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విస్మరి ంచాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా విద్యార్థుల సమస్యలు ఎక్కడి వేసిన గొంగడి అక్కడిలానే ఉందన్నారు. రూ.4,500 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో వేధిస్తున్నారని దీని ద్వారా విద్యార్థులు పరీక్షల వేళ మానసిక ఆందోళన పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిందని ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వ అసమర్ధత పాలన అని గత పాలకులు విమర్శించుకోవడమే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వాలు స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నయకులు శివ పార్థు బాను మనోజ్ సిద్దార్థ్ పాల్గొన్నారు.

సాగులో ఉన్న అటవీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఎస్సీ,ఎస్టీ, ఇతర వెనుకబడిన కులాల వారు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు వెంటనే హక్కు పత్రాలు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గుడిపల్లి మండలంలోని ఘాట్ నెమలిపూరం గ్రామంలో పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 70ఏండ్ల నుండి సాగు చేసుకుంటున్న అటవీ భూములకు గత ప్రభుత్వం 2022 నవంబర్ 8 నుండి డిసెంబర్ 8 వరకు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇస్తామని,దరఖాస్తులు స్వీకరించి ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఎస్సీలు ఇతర కులస్తులు మూడు తరాలు సేద్యం చేసుకున్న వారికి హక్కుపత్రాలు ఇవ్వాలని చట్టం చెబుతున్న అటవీ అధికారులు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాగుదారుల పై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య,అటవీ భూ సాధన కమిటీ సభ్యులు బుర్రి యాదగిరి,బుర్రి శంకర్, బుర్రి చంద్రమౌళి, బుర్రి లోకేష్, లింగాల లక్ష్మయ్య, మలికంటి సైదులు,రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం గ్రామంలో పోరుబాట కార్యక్రమం సందర్భంగా పార్టీ జై కేసారం నేలపట్ల గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఎల్లంకి ఎక్స్‌రోడ్ నుంచి నేలపట్ల రోడ్డును సందర్శించారు.ఈ సందర్భంగా రాగీరు కిష్టయ్య మాట్లాడుతూ గ్రామాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటిని పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. జై కేసారం గ్రామంలో జై కేసారం గ్రామంలో గండి చెరువు వద్ద కల్వర్టు లేక రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఎల్లంకి ఎక్స్‌రోడ్ నుంచి వెళ్లే నేలపట్ల వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని గండి చెరువు వద్ద కల్వర్టు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లె మధు కృష్ణ, బోదాసు వెంకటేష్ నాయకులు బుట్టి కృష్ణ, బోదాస్ నరేష్ పల్లె శివకుమార్, సంజీవ, నక్క లక్ష్మయ్య, ఎడ్ల నరసింహ, బొడిగ సైదులు, సాంబశివుడు, బోదాసు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా టీఎన్ స్వామి



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా టీఎన్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఈ ఎన్నికలలో పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా అలక సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బుడిగె శంకర్, కోశాధికారిగా సట్టు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యాగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా చామకూరి వీరయ్య, వనపర్తి శ్రీనివాస్, గుంజ రవీందర్, సహాయ కార్యదర్శులుగా యారవ సురేష్, దేవులపల్లి శంకరాచారి, తునికి పాటి బాలకృష్ణ, ముఖ్య సలహాదారులుగా దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, మానుకొండ రామ్ రెడ్డి, పర్వతం పరమేష్ రావుల రాజు, కార్యవర్గ సభ్యులుగా కొణతం అనిల్‌రెడ్డి, కంభం సీతారాంరెడ్డి, రావిరాల యుగంధర్, పారుపల్లి సుధీర్, ఒగ్గు సతీష్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎంపిక పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.


నేడు మండలంలో సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర ఐదవ రోజైన గురువారం మండలంలోని నీర్నెంల గ్రామం నుండి ఉదయం 7:30 గంటలకు ప్రారంభమై 8:30 గంటలకు నిదాన్‌పల్లి గ్రామం, 9 గంటలకు ఇంద్రపాలనగరం, 11:30 గంటలకు సర్నేనిగూడెం గ్రామం చేరుకొని మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం చేసి విశ్రాంతి తీసుకోనున్నారు. రాత్రి 7 గంటలకు వెల్లంకి గ్రామం చేరుకొని సభ అనంతరం బస చేయనున్నారు.

ఆస్పత్రినిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పనులను బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు దాదాపు పూర్తయ్యాయని త్వరలోనే ఆసుపత్రి ప్రారంభం కానుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు యాశారపు లక్ష్మీ వెంకన్న, గాజుల సుకన్య, రాచకొండ సునీల్, మట్టిపల్లి కవిత వీరేందర్, చోగొని అఖిల లక్ష్మణ్, భానోతు వెంకన్న, నాయకులు లింగాల వెంకన్న, కొండ వెంకన్న, మంగినపల్లి రాజు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షునిగా రాపోలు ప్రభాకర్



నవతెలంగాణ-చండూరు

మునుగోడు నియోజకవర్గ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) నూతన కమిటినీ బుధ వారం చండూరులో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించారు. గౌరవఅధ్యక్షుడిగా మహేశ్వరం సతీష్, నియోజకవర్గ అధ్యక్షు డిగా చండూరు పట్టణానికి చెందిన రాపోలు ప్రభాకర్, నియోజకవర్గ ఉపా ధ్యక్షులుగా సంగెపు మల్లేష్ (చండూరు), ముద్దం శ్రీనివాస్ (మర్రిగూడెం), జాజులస్వామి (మునుగోడు), నక్క శ్రీనివాస్ (నాంపల్లి), ప్రధాన కార్యదర్శిగా ముడుపు శ్యామ్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కర్నాటి వెంకటేశం, దొమ్మటి కృష్ణ, పల్లె యాదయ్య, ఈడెం గణేష్, కోశాధికారిగా సంగెపు మల్లికార్జున్ ఎంపిక చేశారు.

ఎన్ఎస్ఆర్ పౌండేషన్ చేయూత

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం గర్నెకుంట గ్రామపంచాయతీకి చెందిన కాటేపల్లి కొండయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎన్ ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి 150 మందికి ఉచితంగా భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శంకర్ యాదవ్ కొండల్ సతీష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ ఎఫెక్ట్



నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 25న నవతెలంగాణ దినపత్రిక జిల్లా టాబ్లాయిడ్‌లో పటేల్ నగర్‌లో విద్యుత్‌లో వోల్టేజి శీర్షికన ప్రచురితమైన వార్తకు విద్యుత్ యంత్రాంగం స్పందించింది. బుధవారం పటేల్‌నగర్‌లో కరెంటు స్తంభాలకు ఉన్న బంచుడ్ కేబుల్ స్థానంలో అల్యూమినియం వైర్‌ను అమర్చే పనులను ప్రారంభించారు. పటేల్ నగర్ లో లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు అల్యూమినియం వైరును ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ పి. సాయి గణేష్ 'నవతెలంగాణ'కు తెలిపారు.

ధర్మ బిక్షం వర్ధంతి

నవతెలంగాణ-మర్రిగూడ

గీత పనివారాల సంఘం వ్యవస్థాపకులు,మాజీ పార్లమెంటు సభ్యులు, బొమ్మగాని ధర్మ భిక్షం 14వ వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో గీతా పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పలువురు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల నిరంజన్ గౌడ్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ , మండల నాయకులు అల్వాల్ నరసింహ,వల్లపు కేశవ గౌడ్,కర్నాటి శేఖర్,కర్నాటి అంజయ్య,శ్రీకాంత్,సీపీఐ మండల నాయకులు కొండ్రెడ్డి గిరి,జక్కుల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని మున్సిపాలిటీ 11వ వార్డు రాయనిగూడెం గ్రామానికి చెందిన పతాని ఈదయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు. బుధవారం ఈదయ దశదినకర్మలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి సూచనల మేరకు 11వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జ్ ఎలుగూరి వెంకటేష్ గౌడ్, ఎలగబోయిన మధు యాదవ్, ఎలుగూరి వీరయ్య గౌడ్ , కొప్పుల రాంరెడ్డి, జంగిలి సైదులు యాదవ్, ఎడ్ల ఉపేందర్, నల్ల మేకల సైదులు వారి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, రూ.5వేలు అందజేశారు.

కొనపురి సాంబశివుడు 14వ వర్ధంతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీఆర్ఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కొనపురి సాంబశివుడు 14 వ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర యాదవుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చల్లా కోటేష్ యాదవ్ , రాష్ట్ర సలహాదారు బెల్లి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ యాదవ సంఘం ప్రముఖులు రాష్ట్ర నాయకులు చీర పంకజ్ యాదవ్,బొబ్బల గోపాలకృష్ణ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుగు లక్ష్మీనారాయణ, అల్లి సుభాష్ ,గంగుల చందు వంశీ,వజ్జ రమేష్, అజయ్,డాక్టర్ అంజిబాబు యాదవ్, జంగయ్య యాదవ్,గుండెబోయిన కిరణ్, కంబాలపల్లి ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీమా చెక్కు పంపిణీ



నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని లక్ష్మీ దేవికాలువ గ్రామానికి చెందిన పాశ్రేపాటి వెంకటేష్ కొన్ని రోజుల కింద ప్రమాదవశాత్తు మరణించారు. వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ యొక్క క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్త కావడంతో వెంటనే స్పందించిన తుంగతుర్తి మాజీ శాసన సభ్యులుడా గాదరి కిశోర్‌కుమార్‌కి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలు, పోస్టుమార్టం రిపోర్టులను భారత రాష్ట్ర సమితి ఇన్సూరెన్స్ విభాగానికి పంపారు. మంజూరైన బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్కును బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్: గాదరి కిషోర్‌కుమార్ వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పూలపెళ్లి జనార్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

హమాలీల సంక్షేమం కోసం సొసైటీ కృషి



నవతెలంగాణ-మిర్యాలగూడ

హమాలి వర్కర్ల సమస్యల పరిష్కారంతోపాటు వారి సంక్షేమానికి హమాలి వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ కృషి చేస్తుందని ఎస్సీఐ హమాలీ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ (సీఐటీయూ) అధ్యక్షులు ధనావత్ బిక్షా నాయక్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌సిఐలో కలీమ్, రవీందర్ సహకారంతో మూడు నెలల కాలం పాటు ఎఫ్సీఐలో హమాలీ పని చేసుకునేందుకు కాంట్రాక్టు దొరికిందని దాని ప్రకారమే సొసైటీలో ఉన్న 14 మంది టోలీల ఆధ్వర్యంలో 210 మంది హమాలీలకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. హమాలీల వేతనాలు ఏరోజుకారోజు చెల్లిస్తున్నామని తెలిపారు. సొసైటీ నిబంధన ప్రకారం ప్రతి హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు వారికి సక్రమంగా వేతనాలు అందిస్తున్నామని దీని విషయంలో కొందరు సొసైటీకి సంబంధం లేని వ్యక్తులు సొసైటీని అవమానించేందుకు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు విషయంలో జీఎంకు రూ.కోటి 20 లక్షలు ఇచ్చినట్లు చేస్తున్న ఆరో పణలు సరైనది కాదన్నారు. దీని విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని హమాలీలు నమ్మవద్దని సూచించారు. సొసైటీలోని టోలీలు ఐక్యంగా ఉన్నారని వారి మధ్య ఐక్యతను దెబ్బతీ సేందుకు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. సొసైటీ విషయంలో బయట వ్యక్తులు ఎవరైనా జోక్యం చేసుకుంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు యమ్ రవి, టోలీలు లాలూ నాయక్, విజయ్ నాయక్, బిల్లు నాయక్, చందర్ నాయక్, చత్రు నాయక్, మౌలా, చిన్నా, రామారావు, బాలోజీ, చిన బాల, హెచ్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చీటకోడూరు రైట్ మెయిన్‌కెనాల్ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనగామ జిల్లా చీటకోడూరు మెయిన్ రైట్ కెనాల్, 1 ఆర్ డి , 15 సీఎంఆర్సి కెనాల్ పనులు పూర్తిచేసి, ఆలేరు మండలం శ్రీనివాసపురం, పటేల్‌గూడెం, శివలాల్‌తండా, గుండ్ల గూడెం గ్రామాలకు సాగునీరు అందించాలని రైతుసంఘం మండల సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ నీటి పారుదల శాఖ అధికారులను కోరారు. బుధవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. ఆలేరు మండలం శ్రీనివాసపురం, పటేల్‌గూడెం, శివలాల్‌తండా, గుండ్ల గూడెం గ్రామాలలో ఇటీవల సాగునీరు అందక వరిచేలు ఎండిపోయాయని, రైతులకు లక్షల రూపాయలలో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. పటేల్‌గూడెం గ్రామంలో కెనాల్ నిర్మించగా, గడ్డి, పిచ్చిచెట్లు మొలి చాయని తొలగించాలన్నారు. ఇరువైపులా రోడ్డు వేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ చేయాలని తెలియజేశారు.

తల్లిదండ్రుల చేత ఎలక్ట్రానిక్ రిపేర్ షాప్‌ను ప్రారంభింపజేసిన కుమారుడు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో నూతనంగా గూని రాజు ఏర్పాటుచేసిన ఆర్‌జి ఎలక్ట్రానిక్ రిపేర్‌షాప్ తన తల్లిదండ్రులైన గూని లింగయ్య-దేవమ్మ బుధవారం రిబ్బన కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం తన కుమారుడు రాజును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆది జాంబవ కమిటీ అధ్యక్షులు సండ్ల లింగయ్య పాల్గొని ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేశారు. యువతి యువకులు స్వయంఉపాధి వివిధ రంగాలలో రాణించి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని లింగయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో తాటిపాముల లింగస్వామి, పాల సంఘం మాజీ చైర్మెన్ గూని మహేష్, తలారి నరసింహ, జినుక సాలయ్య, డా. నకిరేకంటి అశోక్, తాటిపాముల కిరణ్‌గౌడ్, జువ్వగోని మధుగౌడ్, జంపాల మల్లేశం, జింక కుమార్, నోముల లింగస్వామి, లింగస్వామి, కాకి చింటూ, కాకి కిరణ్, అవనగంటి గోపాల్, గుని కృష్ణ, గుని మదు, జంపాల మహేష్, బండ్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐల బదిలీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలో పనిచేస్తున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బుధవారం బదిలీ అయ్యారు. భువనగిరి మండల ఆర్ఐగా పనిచేస్తున్న భద్రయ్య ఆలేరు తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆలేరులో పనిచేస్తున్న సహేదా సాహెబ్ భువనగిరికి బదిలీపై వచ్చారు. మరొక ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఆర్అండ్ఆర్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. కలెక్టరేట్‌లో ఆర్అండ్ఆర్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేసే బలరాం భువనగిరికి బదిలీపై వచ్చారు.

మంత్రివర్గంలో మైనార్టీలకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మైనార్టీలకు అవకాశం కల్పించాలని టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్‌చైర్మెన్ అధ్యక్షులు, కాంగ్రెస్ రామన్నపేట పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్ కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని కోరారు. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ అధిష్టానానికి లేఖ రాశారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హాస్టల్‌లో కాంగ్రెస్ ఘనవిజయంలో మైనార్టీలు పాత్ర అత్యంత ముఖ్యమైనదన్నారు.ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం మరువరాదన్నారు. ఒక ముఖ్యమంత్రి పదవి కూడా మైనార్టీలకు ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల్లో, కార్పొరేషన్ పదవులో మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్‌గౌడ్‌లకు లేఖ రాశామన్నారు.ఈ మధ్య వరకు విస్తరణలోనైనా మైనార్టీలకు అవకాశం ఇవ్వాలన్నారు.

అర్హులైె రైతులందరికీ కొత్త రుణాలు అందజేస్తాం

సింగిల్‌విండో చైర్మెన్ కొప్పులనిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-అడ్డగూడూరు

అర్హత ఉన్న రైతులందరికీ కొత్త రుణాలు అందజేస్తామని సింగిల్ విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. అడ్డగూడూర్ మండలకేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో వెంకటేశ్వర్లు సంఘం సభ్యుల సమీక్షంలో ఆస్తిఅప్పుల నివేదికను వెల్లడించారు.అనంతరం సింగిల్‌విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హత ఉన్న రైతులందరికీ కొత్త రుణాలు అందజేస్తామన్నారు.అర్హులకు 80శాతం రుణమాఫీ అయిందని, మిగతా వారికి కూడా అతి త్వరలో రుణమాఫీ అవుతుందన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ చెడే చంద్రయ్య , మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, ఇటికాల చిరంజీవి, సహకార సంఘం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సహకార సంఘం సభ్యులు, రైతులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజపేట తహసీల్దార్‌గా అనిత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల తహసీల్దార్‌గా సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం బాధ్యతల స్వీకరించారు. గత నెల 15వ తేదీన విధులు నిర్వర్తిస్తున్న దామోదర్‌ను సీసీఎల్‌కు బదిలీ అయ్యారు.. దీంతో ఫిబ్రవరి 19వ తేదీ నుండి రాజపేట ఇన్‌చార్జి తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ వెంకట్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.

కాంగ్రెస్ 420 హామీలకు 450 రోజులు గడిచింది

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచిందని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ బిక్షం గౌడ్ అన్నారు.బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్వాములవారి లింగోటం గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. దరఖాస్తులను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డిఓ ,కలెక్టర్‌కు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్,దూడలు భిక్షం బత్తుల జంగయ్య గౌడ్ చినుకుని మల్లేశం శాగ చంద్రశేఖర్‌రెడ్డి,బాతరాజు సత్యం, రాధారపు సత్తయ్య, కట్ట కృష్ణ ,బాత్ రాజు, ఇస్తారి, మునగాలరాజశేఖర్‌రెడ్డి,లగోని పాండు, దిండు భాస్కర్ పాల్గొన్నారు.

తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో విశ్వ వసు నామ నూతన సంవత్సరం పంచాంగాన్ని రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. హిందువుల కాల పరిమాణ తెలియజేసేదే ఈ పంచాంగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వరరావు గారు జిల్లా అధ్యక్షులు ఆకారపు రమేష్ గౌరవ సలహాదారులు పళ్లెం కృష్ణమూర్తి, దానం రామేశ్వరరావు, మధు రావు శ్యాంసుందర్రావు, మణిశర్మ, పాదరాజు ఉమా శంకర్ గారు, పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, దేవరకొండ నరసింహచారి, పట్టణ ఉపాధ్యక్షులు రామగిరి కోటేశ్వర్‌శర్మ, నారాయణ, మణికంఠ శర్మ, కార్యవర్గ సభ్యులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ,రామకృష్ణశర్మ పుట్టపాక భీష్మ, వేణు, నరేష్‌శర్మ పాల్గొన్నారు.

బాలకృష్ణకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైె ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన మోత్కుపల్లి బాలకృష్ణ కి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ బుధవారం రూ.5వేల ఆర్థికసాయం మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మండల సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, ఆత్మ డివిజన్ చైర్మెన్ మేక వెంకటేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, మండలఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, రాజపేట పట్టణశాఖ అధ్యక్షులు బెడిదే వీరేశం, ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షులు పులి చంద్రమౌళి, ఉల్లి రమేష్‌గౌడ్, వరిమడ్ల బాలకృష్ణ, సుదం నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూడిద భిక్షమయ్యగౌడ్‌కు మోత్కుపల్లి బాలకృష్ణ కృతజ్ఞతలు చెప్పారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బొమ్మగాని ధర్మ బిక్షం

నవతెలంగాణ-చండూరు

స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఎంపీ ప్రజల మనిషి బొమ్మగాని ధర్మ బిక్షం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనిసీపీఐ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య అన్నారు. కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 14వ వర్ధంతిని బుధవారం బంగారుగడ్డ గ్రామంలో ఆ పార్టీ మండల పార్టీ కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ తో కలిసి ధర్మ బిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, దోటి వెంకన్న, మాజీ జెడ్పిటిసి మాధగోని విజయలక్ష్మి, మాజీ సర్పంచులు బోయపల్లి జంగయ్య, బోయపల్లి బిక్షమయ్య, గ్రామ శాఖ కార్యదర్శి పల్లె నరసింహ, గీత పనివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకరయ్య గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులు పెడితే సహించం

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవ తెలంగాణ -క్లాక్ టవర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడితే సహించబోమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ లో పదవ తరగతి లీకేజీ కేసులో స్థానిక ఎమ్మెల్యే అనుచరులే ఉన్నారని దాని వెనక ఎమ్మెల్యే హస్తం ఉన్నట్లు అనుమానం ఉన్నదని తెలిపారు.ఉగ్గిడి శ్రీనివాస్ ఎమ్మెల్యే డ్రైవర్ నే దీని వెనక అసలు సూత్రదారని అతన్ని ఆ కేసు నుంచి ఎమ్మెల్యే బెదిరింపులతో పోలీసులు తప్పించారని ఆరోపించారు.నిందితులు స్కూల్ యాజమాన్యలతో భారీ మొత్తంలో ప్యాకేజీ మాట్లాడుకుని డైలీ పేపర్ లీకేజీ చేసేందుకు కుట్రలు చేశారని పేర్కొన్నారు.ఒక అమ్మాయిని బెదిరించి పేపర్ లీక్ చేయాలని ప్రయత్నం చేశారని నకిరేకల్ లో దాడులు,దౌర్జన్యాలు, ఆక్రమణలు చేసే నైజం స్థానిక ఎమ్మెల్యే మనుషులకే ఉన్నదని. పేపర్ లీకేజి వ్యవహారంలో కూడా ఇతరులకు దైర్యం లేదని తెలిపారు.దీనిపై ఒక పేపర్ లో వచ్చిన క్లిపింగ్ నూ కేటీఆర్ షేర్ చేశారని తప్పును సరి చేసుకోవడానికి పెట్టిన క్లిప్పింగ్ అన్నారు.దీని ఆధారంగా కేటీఆర్ పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేస్తూ దీనికి తోడు మరో రెండు కేసులు పెడతారా.. అని ప్రశ్నించారు.కేటీఆర్ నూ చూస్తే ప్రభుత్వానికి,కాంగ్రెస్ పార్టీకి భయమని అన్నారు.సీఎం మెప్పు కోసం ఎమ్మెల్యే ఇక్కడ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఆజ్ఞతం నుంచి వీరేశం బయటకు వచ్చిందే... టీఆరెఎస్ తో కదా అని గుర్తు చేశారు.టీఆరెస్ లో పని చేసి వెళ్లిన వేరేశం కు కేటీఆర్ నె విమర్శించే స్థాయి లేదు అని అన్నారు.ఇటీవల ఒక సందర్భంగా సీఎం కు స్వీట్ పెట్టబోతే నెట్టేసింది నిజం కాదా... సీఎం పై ఎందుకు ఎస్సి ఎస్టీ కేసు పెట్టలేదో చెప్పాలన్నారు.కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారు.సమయం వచ్చినప్పుడు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.పోలీస్ అధికారులు కూడా అక్రమ కేసులపై ఆలోచించాలి.చట్టాన్ని కాపాడేలా చూడాలని తెలిపారు.కాంగ్రెస్ నేతల దాడులను,దౌర్జన్యలను తిప్పి కొట్టె రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎన్ని కేసులు పెట్టినా బిఆరెస్ పార్టీ భయపడబోదు.అక్రమ కేసులు ఎదుర్కొంటూ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,నకిరేకల్ నియోజకవర్గ నాయకులు మేకల రాజిరెడ్డి, పగడం నవీన్ రావ్, రాచకొండ శ్రవణ్, యానాల లింగారెడ్డి, దైదా పరమేశం తదితరు నాయకులు పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీసీల రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, ,బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఎనుగంటి రాజు నేత డిమాండ్‌చేశారు. బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గాంధీనగర్లోని యాదవ భవన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42శాతం రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తే సరైన పద్ధతి కాదని చట్టం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్‌దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు నేత, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్, యాదవ హక్కుల రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెల్ల కోటేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి సట్టు యాదగిరి, జిల్లా కార్యదర్శి సూర ముత్యాలు, దేవులపల్లి నరసింహ హరిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 11న బార్‌అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారులైన న్యాయవాదులు ఎ.సుధాకర్ రావు ఏచురి శ్రీనివాస్ బుధవారం నోటిఫికేషన్ లో తెలిపారు. బార్ లో 144మంది న్యాయవాదులు సభ్యత్వం కలిగి ఉన్నారు. 27న ఓటర్స్ జాబితా ప్రకటిస్తారని, 27, 28నఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు నామినేషన్లు స్వీకరణ, ఏప్రిల్ ఒకటిన నామినేషన్ల పరిశీలన, 2న నామినేషన్ల ఉపసంహరణ, 3న అభ్యర్థుల జాబితా ప్రకటన, 10న ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2గంటల బార్ అసోసియేషన్ లో వరకు పోలింగ్, వెంటనే మధ్యాహ్నం 3గంటల నుండి ఓట్ల లెక్కింపు. వెంటనే ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

బొమ్మగాని ధర్మభిక్షం చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

నవతెలంగాణ-భువనగిరి

ప్రజలమనిషి, తెలంగాణ సాయుధ పోరాటయోధులు బొమ్మగాని ధర్మభిక్షం పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేరాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ విజ్ఞప్తి చేశారు.బుధవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, చేనేతకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి భిక్షపతి, పట్టణ కార్యవర్గ సభ్యులు చొప్పరి సత్తయ్య, నాయకులు నాగపురి యాదగిరి, ముడుగుల ఉప్పలయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలకేంద్రంలో ధర్మభిక్షం చిత్రపటానికి సీపీఐ ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి అన్నెమైన వెంకటేశ్,పల్లపు మల్లేష్, గీతకార్మికుల సంఘం మండలనాయకులు ఉడుతమైసయ్య, తుమ్మల జయమ్మ లావుడియా బుజ్జి, పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో గౌడసంఘాల ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గీతపనివారల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎర్ర రమేష్ గౌడ్, సర్ధార్ సర్వాయి పాపన్న సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి గౌడ్, గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య గీతపనివారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేష్, బత్తుల సత్తయ్య, బోయపల్లి మల్లేషం, వీరమళ్ళ ముత్తయ్య భూపతి నర్సింహ్మా బాలగోని గణేష్, గోపగోని మల్లయ్య, బాలగోని స్వామి, నోముల వెంకటేష్, ఆకిటి స్వామి, వీరమళ్ళ నర్సింహ్మా, చెరుకు శివరాజ్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: రాజపేట మండలంలో బేగంపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ధర్మభిక్షం చిత్రపటానికి గీతపనివారల సంఘం అధ్యక్షులు బావుపేట వెంకటయ్య ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనగా పాసిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడారు. ఉపాధ్యక్షులు జెల్ల భిక్షపతి, డైరెక్టర్ జిల్లా బాలనగర్, జల్ల వెంకటయ్య, బొమ్మగాని బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం మల్లగూడెం గ్రామానికి చెందిన రెడ్డబోయిన హరిబాబు ఎలియాస్ అభి 19 ఆత్మహత్య చేసుకున్న విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. ఏఎస్ఐ మైసయ్య, తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 21వ తేదీన రెడ్డబోయిన హరిబాబు ఇంటి నుండి వెళ్లిపోగా, హరిబాబు తండ్రి మల్లేశం గ్రామస్తులు వెతకగా జాడ తెలియకపోవడంతో 24వ, తేదీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ మైసయ్య మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. కాగా బుధవారం ఉదయం ఊరి పొలిమేరలోని మొల్లగుట్ట వద్ద వేపచెట్టుకు తాడుతో హరిబాబు ఉరేసుకున్నట్లు గుర్తించారు.ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలపగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేదల భూముల కబ్జాకోరు

రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టునుఖండించండి

నవతెలంగాణ -క్లాక్‌టవర్

ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, రోడ్లను ,350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం భూ కబ్జా కోరని తక్షణమే రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై కేసులు నమోదు నమోదు చేసి పేదల ఇండ్ల స్థలాలకు వారి భూములు వారికి అప్పగించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భూ కబ్జా కోరును అరెస్టు చేయకుండా ఇళ్ల స్థలాల హక్కుదారులను అరెస్టు చేయడం సిగ్గుచేటని, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని, మరికొందరు నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రామోజీ సంస్థపై కేసులు నమోదు చేయాలని, పేద ప్రజలకు తమ ఇంటి స్థలాలను అప్పగించి, అక్కడే నివాసం ఉండే విధంగా ఇండ్లు నిర్మించుకోవడానికి నిధులు కేటాయించాలని ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

ధర్మబిక్షం వర్ధంతి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ సాయుధ పోరాటయోధులు, మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం 14వ వర్ధంతిని బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, తొర్పునూరి మల్లేశ్, మొగుదాల రమేశ్, సందగల్ల సతీశ్, బొడిగె బాలకృష్ణ, సుర్వి నర్సింహా, ఉడుగు మల్లేశ్, మారగోని అశోక్, చెరుకు లింగస్వామి, తొర్పునూరి రవి, లింగస్వామి, ఉప్పాగుల నాగరాజు పాల్గొన్నారు.



గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ పిలుపుమేరకు అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కేంద్రంలోని శివాజీ నగర్‌లోని గర్భిణీ మమత ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా డాక్టర్ల సలహా తీసుకోవాలని, డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని ప్రోత్సహించారు. అనంతరం ఆమెకు సమతుల్య ఆహార(న్యూట్రిషన్) కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, తహశీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఆర్ఐ సుధాకర్, సత్యనారాయణ, లక్ష్మీ, బాలాశ్రీ, లావణ్య, శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 209 వ రోజున నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన మహ్మద్. జావిద్ అలీ పుట్టిన రోజు సందర్భంగా వారి తమ్ముడు మహ్మద్ వాజిద్ నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానంచేశారు. ఈ కార్యక్రమానికి దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యానాల సతీష్ రెడ్డి, ఐతరాజు రాజేష్ , ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత పై దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-చండూరు



2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అమలు చేయనందున బుధవారం మండలం లోని చామ లపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వరికుప్పల గిరి, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు గుండెల యాదగిరి, బూత్ అధ్యక్షులు నీలకంఠం నగేష్, కాటం ఆంజనేయులు, నాయకులు నరాల ఆంజనేయులు, గోశ్వారి శేఖర్, నాంపల్లి నరేష్, కాటం అశోక్, ముంత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

కిట్స్‌లో మూగిసిన శిక్షణ తరగతులు

నవతెలంగాణ-కోదాడటౌన్



స్థానిక కిట్స మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో జావా ప్రోగ్రామింగ్ పై మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్‌గా వచ్చినటువంటి రాకేష్ జావా ప్రోగ్రామింగ్ పై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించడం జరిగింది. ఈ జావా ప్రోగ్రాం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్‌రావు విభాగాధిపతురాలు డాక్టర్ స్రవంతి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి అపరాల సాగుకు.. అనువైన రకాలు, మెళకువలు

- యాజమాన్య పద్ధతులు తక్కువ నీటితో అధికదిగుబడులు

వ్యవసాయాధికారి సందీప్

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలో పండించే అపరాల్లో పెసర, మినుము ముఖ్యమైనవి. సుమారుగా 65-80 రోజుల్లో కోతకు వచ్చే ఈ పంటలు 15 వేల ఎకరాల్లో సాగుచేయబడుతున్నది. సాగు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం వలన రైతులు వేసవి పప్పుధాన్యాల సాగు చేసుకోవచ్చు. పెసర, మినుం పంటలు తక్కువ కాల పరిమితి కల్గి ఉంటం వల్ల, తక్కువ నీటి వసతి ఉన్నచోట కూడా పండించేందుకు అనుకూలంగా ఉంటుంది. అన్ని కాలాల్లో పండించే ఈ పప్పు దినుసులు మన ఆహారంలో ముఖ్యపాత్ర పోషిస్తాస్థాయి.

సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి : మండల వ్యవసాయాధికారి సందీప్

అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకోకపోవడం నిస్సారమైన భూముల్లో వర్షాధారంగా సాగుచేయడం, సరైన యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం, చౌడు విస్తీర్ణం పెరగటం సరైన సమయంలో కలుపు నివారణ చేయకపోవటం వరి మాగాణుల్లో ఊద ,బంగారు తీగ ప్రధాన సమస్య తెగుళ్ళకు, పురుగులకు లొంగిపోవటం- తెగుళ్ళల్లో పల్లాకు, మొవ్వుకుళ్ళు, ఆకుముడత, ఎండు పండించిన పంటకు సరైన ధర రాకపోవడం. కాబట్టి రైతులు సరైన యాజమాన్య పద్ధతులతో సాగు చేస్తే, వాణిజ్య పంటలతో పోటీగా ఆదాయాన్ని పొందవచ్చుని తెలిపారు.

అపరాల సాగుకు కొద్దిపాటి నీటివనరులు

ఈ అపరాల సాగుకు సుమారు 300 మి.మీ. నీరు అవసరం ఉంటుంది. కొద్దిపాటి నీటిసదుపాయం ఉన్న రైతులు కీలక దశలో 3-4 నీటితడులు ఇచ్చినట్లయితే ఈ పంటలను సమర్థవంతంగా సాగు చేసుకోవచ్చు. వాణిజ్య పంటలైనటువంటి ప్రత్తి, మిరప, అలాగే యాసంగి మొక్కజొన్న, వేరుశనగ, వరి తీసిన తరువాత ఖాళీగా ఉన్న భూముల్లో పెసర, మినుము సాగుచేయవచ్చు. వేసవిలో సాగుచేసే పెసర, మినుము పంటల్లో చీడపీడల బెడద తక్కువగా ఉండటం వలన తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చు.

ఎర్ర నేలల్లో అధిక దిగుబడులు

నీటి వసతి కలిగిన ఎర్ర నేలలు, సారవంతమైన మురుగు నీరుపోయే సౌకర్యం గల నల్ల నేలలు కూడా అనుకూలం. నీరు బాగా ఇంకి తేమను పట్టి ఉంచే మధ్యస్థ బరువైన నేలలు అనుకూలమైనవి. సమస్యాత్మక భూములు ముఖ్యంగా చౌడు భూములు ఈ పంటల సాగుకి పనికిరావు.

అనువైన నువైన రకాలు:

పెసర: యంజిజి-295, యంజిజి-347, యంజిజి-348, యంజిజి-351, యంజిజి-385, డబ్ల్యుజిజి-37, డబ్ల్యుజిజి-42, ఐపియం-2-14, టియం-96-2.బీ మినుము: యంబిజి-207, డబ్ల్యుబిజి-26, పియు-31, ఎలిబిజి-752, ఎల్బిజి-787, టిబిజి-104, జిబిజి-1

వేసవికి అనుకూలమైన పెసర రకాలు-లక్షణాలు

యంజిజి-295: కాపు పైభాగాన గుత్తులుగా వస్తుంది. గింజ మధ్యస్థ లావుగా ఉండి, సాదాగా ఉంటుంది. మొవ్వుకుళ్ళు తెగులు, ఆకుమచ్చ తెగులును కొంతవరకు తట్టుకుంటుంది. పంట కాలం 65-70 రోజులు, ఎకరానికి ద 5-6 క్వింటాలు దిగుబడి వస్తుంది.

28న మున్సిపాలిటీ ఎదుట మహాధర్నా

- సీపీఐ(ఎం) మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా 20 వార్డుల్లో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం పూర్తయి నెలలు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపాలిటీలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. గాంధీ పార్కు, నాగులకుంటను సుందరీకరణ చేయాలని డిమాండ్‌చేశారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఇంటి పన్ను తగ్గించాలన్నారు. వంద పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తిచేసి వైద్య సేవలు అందించాలన్నారు. కొండూరు రోడ్డు, వలిగొండ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించాలన్నారు. మున్సిపాలిటీలో దివీస్ పరిశ్రమ వారు వాటర్‌ప్లాంట్లను పునర్ ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, బత్తుల దాసు, ఉప్కాగుల శ్రీను, నాయకులు బాతరాజు దశరథ, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, భావండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి పాల్గొన్నారు.

కుతుబ్‌షాపురంలో సీసీ రోడ్ల ప్రారంభం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలోని కుతుబ్ షాపురం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి బుధవారం సీసీ రోడ్లను ప్రారంభించారు. మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ, దశల వారిగా మండల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఎన్ ఆర్. ఈ. జి ఎస్ నిధుల ద్వారా మంజూ రయ్యాయి. గ్రామ ప్రజలు కొత్త రోడ్ల నిర్మాణంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ, అభివృద్ధికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ కటికం రమేష్, ఆకుల కృష్ణయ్య, బెల్లంకొండ శేఖర్, గడ్డం అరవింద్. సలిగంటి వాసు తదితరులు పాల్గొన్నారు.